www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్  సంపుటి : 16  సంచిక : 159 గురువారం, మార్చి 05, 2026, పేజీలు - 12  వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై దాడి

**- 101 మంది గల్లంతయినట్లు సమాచారం**



**కొలంబో,మార్చి 4 :** ఇజ్రాయెల్-అమెరికా కూటమి, ఇరాన్ మధ్య యుద్ధంతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్‌కు చెందిన నౌకపై జలాంతర్గామి దాడి జరిగింది. ఈ దాడిలో 101 మంది గల్లంతయ్యారు.

మిగతా2లో...

## ఐదోరోజూ పరస్పర దాడులు

**ఇజ్రాయిల్ దాడులకు దీటుగా ఇరాన్ బాంబులు**

**టెహ్రాన్ ప్రార్థనా మందిరంలో ఖమేనీ భౌతీక కాయం**

**మూడ్రోజుల పాటు ప్రజల సందర్శనకు అనుమతి**



2లో

### హోంమంత్రి అమిత్ షాతో

## సిఎం రేవంత్ భేటీ

**ఇటీవల నక్సల్స్ లొంగుబాటు తదితర విషయాల ప్రస్తావన**

**సిఎంను, డిజిపి బృందాన్ని అభినందించిన అమిత్ షా**





**న్యూఢిల్లీ,మార్చి 4 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతో ంది. బుధవారం రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందుకోసం అమిత్ షా నివాసానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. సీఎం వెంట తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ ఉన్నారు. ఇటీవల పలువురు మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి తదితరులు తెలంగాణ ప్రభుత్వం

మిగతా2లో...

### సింగూర్ డ్యామ్ భద్రతకు

# కట్టుదిట్టమైన చర్యలు

**త్వరలోనే స్వయంగా డ్యామ్ ను సందర్శిస్తా**

**ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు**

**జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి**

**పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు,రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా**

**ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి**

**అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు**





**హైదరాబాద్,మార్చి 4 :** సింగూర్ డ్యామ్ భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారంగ నిలిచిన సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. స్వయంగా తాను సింగూర్ ప్రాజెక్టును సందర్శించి పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షిస్తానని ఆయన ప్రకటించారు. బుధవారం ఉదయం సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సితక్క,వివేక్ వెంకటస్వామి లతో కలసి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ఆయన నీటి పారుదలశాఖ ఇంజినీర్లతో ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జంటనగరాలకు తాగునీటిని సరఫరా చేస్తూ, పరిసర ప్రాంతాలకు సాగునీరూ అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టును పరిరక్షించడంతో పాటు పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని


మిగతా2లో...

## యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

**త్వరలోనే వివరాలు బయటపెడతాం**

**జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను పక్కన పెట్టారు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్,మార్చి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** యంగ్ ఇండియా స్కూల్స్‌లో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు.. అన్ని ఆధారాలు ఉన్నాయి. త్వరలో అన్ని బయట పెడుతానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్

మిగతా2లో...

## అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక

**● 6 లక్షల మంది మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీ ● ఈ నెల 8 నుంచి స్క్రీనింగ్ ప్రారంభం ● టీ డయాగ్నస్టిక్స్ ద్వారా ఒక్కొక్కరికీ 30 రకాల పరీక్షలు ● 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు ● ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**హైదరాబాద్,మార్చి 4 :** రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ

మిగతా2లో...

## 99 రోజుల పాటు 'ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక'

**కార్యక్రమం విజయవంతంపై సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్**



**హైదరాబాద్,మార్చి 4 :** మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి

మిగతా2లో...



# సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన స్పష్టం చేశారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు, రాష్ట్ర అధికారుల నుంచి భద్రతా పరిస్థితిపై హెచ్చరికలు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక జోక్యాలు, నీటిమట్టం దిగువన అండర్‌వాటర్ పరిశీలనలు, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూర్ డ్యామ్ పై 2025 మధ్యకాలం నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో నిర్వహించిన అంచనాల్లో ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, రివెట్ మెంట్ నష్టం, ప్లంజ్ పూల్ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇవి దిగువ ప్రాంతాల్లో వరద ముప్పుకు దారితీసే అవకాశాలపై ఆందోళనలు రేకెత్తించాయన్నారు. 29.91 టీఎంసీల స్థూల సామర్థ్యం గల ఈ రిజర్వాయర్ ప్రతీ సంవత్సరం హైదరాబాద్‌కు 6,7 టీఎంసీల నీటిని సరఫరా చేస్తోందని ఆయన తెలిపారు. డ్యామ్ భద్రత విషయం లో పూర్తి బలోపేతం జరిగే వరకు అధిక ప్రమాదం కలిగించే ఆపరేషన్లు నిలిపివేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బండ్ దిగువన నీటిని పూర్తిగా వదలకుండా దాగి ఉన్న నష్టాలను గుర్తించేందుకు సోనార్ పరీక్షలు మరియు అండర్‌వాటర్ సర్వేలు చేపట్టి 2,3 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. త్వరలోనే స్వయంగా ఆనకట్టను సందర్శిస్తానని ప్రకటించిన ఆయన, ఒకే సీజన్‌లో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు, పంటల విరామం రాకుండా చూడాలన్నారు. ఇదే సమయంలో సింగూర్ కాలువ లైనింగ్ పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. మొత్తం 13 కి.మీ.లో 9 కి.మీ. పూర్తయ్యాయి; మిగిలిన 4 కి.మీ.ను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గత ఆగస్టులో నిల్వలను భద్ర పరిమితులకు కట్టడి చేసి, నియంత్రిత నీటి విడుదలలు ప్రారంభించినప్పుడు ఆనకట్టపై ముప్పు స్థాయి పెరిగిందని, డిసెంబర్ నాటికి దశలవారీగా ములుగు జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాలెం వాగు గేట్లు,రెగ్యులేటర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాలెంవాగు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నివేదికను సమర్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలకు గాను అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. జూన్ 2 వ తేదీ వరకు భూసేకరణ పూర్తి చేయాలని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన సింగూరు ప్రాజెక్టు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు, , ఇంజనీరింగ్ శాఖ ముఖ్య అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సింగూరు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తమ్ కుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామిలు చర్చించారు. డ్యామ్ సేఫ్టీ ప్రభుత్వానికి ఎంతో ప్రాధాన్యత అంశం అన్నారు. నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ సంస్థ రూపొందించిన నిబంధనల మేరకు సింగూర్ డ్యాం ను పరిరక్షించాలని మంత్రులు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. సింగూరు డ్యామ్ సేఫ్టీ నిర్మాణ పనులపై టెక్నికల్ కమిటీని నియమించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులకు సూచించారు.సింగూరు ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టు సుందరీ కరణ , పరిరక్షణ పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆందోల్‌లో చిన్న నీటి ప్రాజెక్టులైనా చెరువుల పునరుద్ధరణ పనుల టెండర్లను పూర్తి చేసి ఈ సీజన్లో రైతులకు సాగునీరు అందించాలని ఆదేశించారు.

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశర చేశారు. హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ఎ÷–లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుధ్య నిర్వహణ, పెండింగ్ ꠰÷ల్లై పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపు మహిళల హెల్త్ ప్రొ÷ల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. మొత్తం స్క్రీనింగ్‌ను 6 నెలల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ప్రజాపాలన రెండో దశను ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, కేన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు, డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు.

# డిఎంకెతో కుదిరిన సీట్ల పంపకం

(మొదటి పేజీ తరువాయి)

స్థానాలు ఉండగా, డీఎంకేతో కూటిమిలో భాగంగా 30 సీట్లకు తగ్గేది లేదని కాంగ్రెస్ పట్టుబడుతూ వచ్చింది. దీంతో సీట్ల పంపకాలపై పరిష్కారానికి డీఎంకేతో సంప్రదింపులు జరిపే బాధ్యతను కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరానికి పార్టీ అధిష్ఠానం అప్పగించింది. కాగా, తమిళనాడు ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవ్రల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ తొలిసారి ఎన్నికల బరిలోకి దిగనుంది. డీఎంకేతో కలిసి పోటీ చేసేందుకు ఆప్ నిర్ణయం తీసుకుంది. సీట్ల పంపకాలపై ఆ పార్టీతో చర్చలు జరుపుతోంది. దీనిపై తమిళనాడు ఆప్ కన్వీనర్ ఎస్ఏఎన్ వశీగరణ్ మీడియాతో మాట్లాడుతూ, డీఎంకే సమన్వయ కమిటీని కలిసామని, కొన్ని సీట్లు అడిగామని చెప్పారు. బీజేపీని అడ్డుకోవడానికి బలమైన కూటమి అవసరమన్నారు. గత పర్యాయం పార్లమెంటు ఎన్నికల్లో బలమైన విపక్ష కూటమి ఏర్పడిందని, అందులో ఆప్ కూడా ఉందని గుర్తుచేశారు. తమిళనాడులో డీఎంకేతో పొత్తుతో ముందుకు వెళ్లాలనుంటున్నామనీ, కేజ్రీవాల్ సైతం ఎంకే స్టాలిన్‌తో మాట్లాడతారని, కచ్చితంగా తమ పార్టీకి గణనీయమైన సీట్లు దక్కుతాయని ఆశిస్తున్నామని చెప్పారు. దక్షిణాదిన ఆప్ భారీ ఓపినింగ్స్ రాబట్టుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# రాజ్యసభకు నితీశ్ కుమార్

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారం దీనికి కావాల్సిన పక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. జేడీయూ కూడా దీనిపై అంగీకారం తెలిపింది. రాజ్యసభకు నితీష్ నామినేషన్ వేసేందుకు తగిన పత్రాలు కూడా సిద్ధమయ్యాయి. ఆయన సంతకం పెడితే చాలు.. నామినేషన్ వేసేందుకు రంగం సిద్ధమైంది. బిహార్ నుంచి జేడీయూ తరపున రెండు రాజ్యసభ స్థానాలకు అవకాశం ఉంది. అందులో రామనాథ్ ఠాకూర్‌ను ఒక అభ్యర్థిగా ఖరారు చేశారు. రెండో అభ్యర్థి విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ రెండో స్థానంలోనే నితీష్ రాజ్యసభకు వెళ్లే అవకాశం ఉంది. నితీష్ దీనికి పూర్తిగా అంగీకరిస్తే గురువారం నాడే నామినేషన్ దాఖలు చేస్తారు. ఇదే జరిగితే నితీష్ బిహార్‌లో చేపట్టబోయే మలిదశ 'సమృద్ధి యాత్ర' వాయిదా పడొచ్చు. ఈ యాత్ర ఈ నెల 8న ప్రారంభం కావాలి. నితీష్ రాజ్యసభకు వెళ్తే సీఎం పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీంతో బిహార్‌కు కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలి. ఈసారి ఆ స్థానాన్ని కూటమిలో అత్యధిక స్థానాలున్న బీజేపీ తీసుకుంటుంది. ఆ పార్టీ అభ్యర్థి నూతన సీఎం అవుతారు. రాష్ట్ర రాజకీయాల నుంచి నితీష్ జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెట్టాలనుకోవడం కూడా ఆయన రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడానికి కారణమని తెలుస్తోంది. దీనిపై త్వరలోనే స్పష్టత రానుంది. ఆయన కుమారుడు రాష్ట్ర రాజకీయాల్లో వస్తున్నారని కూడా తెలుస్తోంది. అందుకే ఆయన జాతీయ రాజకీయాలకు దగ్గరవుతున్నారని ప్రచారం.

# జైలు నుంచి విడుదలయిన బాల్క సుమన్ తదితరులు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా సెషన్స్ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేయడంతో ఆయన బయటకొచ్చారు. బాల్క సుమన్‌తో పాటు రాజారెడ్డి, అనిల్, లక్ష్మీకాంత్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ ఆఫీసుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌ను ఎలా పంపించారని అడిగితే పోలీసులు తమపై లాఠీ చార్జి చేశారని పేర్కొన్నారు. వాళ్లు దాడి చేస్తే.. మాపైనే రివర్స్‌లో కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ ఘటనలో 22 మందిపై అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కేవలం 7 స్థానాల్లో మాత్రమే గెలిచిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ పీఠం ఎలా వస్తుందని మండిపడ్డారు. ప్రజా తీర్పును మంత్రి వివేక్ గౌరవించడం లేదని విమర్శించారు. జిల్లాలోని కలెక్టర్ నుంచి తహశీల్దార్ వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగుల్లా కాకుండా విశాఖ ఇండస్ట్రీస్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో వికృత క్రీడ ప్రారంభించారని బాల్క సుమన్ అన్నారు. జైలు లోపల కూడా తమను ఇబ్బంది పెట్టారని వెల్లడించారు. నిన్న హోలీ, ఇవాళ నా కొడుకు పుట్టిన రోజు.. ఈ టైమ్‌లో నన్ను ఇంట్లో లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు దిగలేదని తెలిపారు. అందర్నీ కలుపుకుపోయాం తప్ప.. కక్ష సాధింపు చేయలేదని స్పష్టం చేశారు. నన్ను జైలులో పెట్టారు కదా.. ఇప్పుడు కడుపు మంట తగ్గిందని అనుకుంటున్నా అని అన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికను ఇప్పటికైనా సవ్యంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# హిందూ పండగలంటే చిన్న చూపెందుకు..?

## • సిఎం రేవంత్‌ను ప్రశ్నించిన రాజాసింగ్

**హైదరాబాద్,మార్చి 4** :హిందు పండుగలు, ముస్లింల పండుగల మధ్య తెలంగాణ ప్రభుత్వం తేడాలు ఎందుకు చూపిస్తోందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. అలాగే హిందూ పండగలపై చిన్నచూపెందుకని అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లింలకు ఇఫ్తార్ ఇచ్చినట్లుగానే హిందువుల కోసం ప్రత్యేక వేడుకలు చేసేలా కాంగ్రెస్ సర్కార్ ప్రకటన చేసేలా చూడాలని కోరారు. రంజాన్ కోసం ఇఫ్తార్ మాదిరిగా హిందువుల కోసం నవరాత్రి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింల ఓట్ల కోసం ఇఫ్తార్ వేడుకలను చేసే నేతలకు హిందువుల ఓట్లు అవసరం లేదా అని ప్రశ్నించారు. ముస్లింల ఓట్ల గురించి టోపీ పెట్టుకొనే రాజకీయ పార్టీలకు హిందువులు బుద్ది చెప్పాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సూచించారు.

# శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

మరో 78 మంది గాయపడినట్టు శ్రీలంక నేవీ, రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు బుధవారంనాడు తెలిపాయి. వీరిలో 32 మంది పరిస్థితి తీవ్రంగా ఉందని పేర్కొన్నాయి. కాగా, 180 మందితో ఉన్న ఐఆర్ఐఎస్ దేనా నౌక మునిగిపోతున్నట్టు తమకు సమాచారం రావడంతో వెంటనే సహాయక సిబ్బందిని రంగంలోకి దించినట్టు విదేశాంగ మంత్రి విజిత హెరాథ్ తెలిపారు. నౌక వేగంగా మునిగిపోతున్న సమయంలో 32 మందిని సిబ్బంది రక్షించారు. గాలె నగర సమీపంలో దక్షిణ తీరానికి కొద్ది దూరంలో ఈ దాడి జరిగింది. క్షతగాత్రులను గాలేలోని స్థానిక ఆసుపత్రికి తరలించారు. సబ్‌మెరైన్‌తో దాడి జరిపిందెవరనేది వెంటనే వెల్లడి కాలేదు. ఐఆర్ఐఎస్ దేనా నౌక విశాఖలో జరిగిన నావికా విన్యాసాల్లో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది.

# ఐదోరోజూ పరస్పర దాడులు

**టెహ్రాన్,మార్చి 4** : ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త కూటమి మధ్య యుద్ధం ఐదోరోజైన బుధవారంనాడు మరింత తీవ్రమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇరాన్ క్షిపణి లాంచర్లు, ఆయుధ ఫ్యాక్టరీలను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ దాడులు జరుపుతోంది. ఇరాన్‌లోని ఉర్మియా, కెర్మాన్‌షా నగరాలకు కూడా దాడులను విస్తరించింది. తూర్పు టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఇజ్రాయెల్‌తో సహా గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై డజన్ల కొద్దీ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఇరాక్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్ క్షిపణులు సౌదీలోని ఎంబసీని, దుబాయ్‌లోని యూఎస్ కాన్సలేట్‌ను ఢీకొట్టాయి. ఖతార్‌లోని అల్ ఉదేద్ ఎయిర్‌బేస్‌పై కూడా ఇరాన్ క్షిపణి దాడి జరిగింది. కెర్మాన్ సిటీ శివార్లలో ఇజ్రాయెల్‌కు చెందిన హెర్మేస్ డ్రోన్‌ను కూల్చేసినట్టు కెర్మాన్ ప్రావిన్స్‌లోని ఐఆర్‌జీసీ ప్రాంతీయ విభాగం తెలిపింది. గత 24 గంటల్లో మూడు హెర్మేస్ డ్రోన్‌లను కూల్చేసినట్టు ప్రకటించింది. మధ్యప్రాచ్యంలోని ఇరాక్ 'ఎర్బిల్ బేస్', కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్‌బేస్, అరిఫ్‌జాన్ ఎయిర్ బేస్ సహా అమెరికా సైనిక స్థావరాలపై ఇంతవరకూ 230 డ్రోన్లు పేల్చినట్టు తెలిపింది. ఇజ్రాయెల్ గత శనివారంనాడు టెహ్రాన్‌పై దాడులు ప్రారంభించినప్పటి ఇంతవరకూ ఇరాన్‌లో 800 మంది వరకూ ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా, ఐదు రోజుల్లో ఇరాన్‌లోని 1,700 లక్ష్యాలపై దాడులు చేసినట్టు యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. వీటిలో నావికాదళ నౌకలు, సబ్‌మెరీన్లు, యాంటీ షిప్ క్షిపణి వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు కూడా ఉన్నాయని వెల్లడించింది. కాగా, ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అల్ ఖమేనీకి ప్రజలు బుధవారం రాత్రి నుంచి మూడు రోజులు నివాళులు అర్పించనున్నాయి. పేటికలో ఉంచిన ఆయన మృతదేహాన్ని టెహ్రాన్‌లోని ప్రార్థనా మందిరంలో ఉంచనున్నారు.

# హోంమంత్రి అమిత్ షాతో సిఎం రేవంత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఎదుట లొంగిపో యారు. ఈ విషయాన్ని సిఎం రేవంత్, డిజిపిలు ,అమిత్ షాకు వివరించినట్లు తెలుస్తోంది. తెలంగాణకు సంబంధించి నక్సల్స్ నిర్మూలన జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా సిఎం రేవంత్‌ను, డిజిపి బృందాన్ని అభినందిం చారు. దేశంలో మావోయి స్టులు నిర్మూలించేందుకు కేంద్రం నిర్దేశిరచుకున్న లక్ష్యం ఆపరేషన్ కగార్ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మార్చి మొదటి వారంలో అగ్రనేతలంతా ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. అలాగే మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు నేపాల్‌లో ఉన్నారంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఆయన ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సదరు కథనాల్లో స్పష్టం చేశారు. ఆయన్ని స్వదేశం తీసుకొచ్చేందుకు తెలంగాణ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారాంటూ ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న గణపతి లొంగిపోవాలంటూ ఆయన సోదరుడు ఇప్పటికే మీడియా ద్వారా కోరిన విషయం విదితమే. ఈ మావోయిస్ట్ అగ్రనేతలు ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులు ఎదుట లొంగిపోయారు. వీరి లొంగుబాటులో తెలంగాణ పోలీసులు అత్యంత కీలకంగా వ్యవహరించారనే ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో డీజీపీతోపాటు సుమతి, విజయ్ కుమార్‌లను అమిత్ షా స్వయంగా అభినందించారని తెలుస్తోంది.

# వేట్లపాలెం ఘటనలో మరోకరు మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 23 మంది సజీవ దహనం కాగా మరో 15 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రుల పాలయ్యారు. ఈ ఘటనలో బుధవారం కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ వీర శ్రీను (39) అనే వ్యక్తి మృతి చెందారు. దీంతో ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 25కు చేరింది. మంగళవారం ఇదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లోవరాజు మరణించిన విషయం విదితమే. తీవ్రంగా గాయపడిన మిగిలిన ఐదుగురు క్షతగాత్రులకు వైద్య సేవలు కొనసాగుతున్నాయి. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# 99 రోజుల పాటు 'ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక'

(మొదటి పేజీ తరువాయి)

శాఖ స్పెషల్ సి.ఎస్. సంజయ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి టి .కె. శ్రీదేవి, ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితరులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ.ఎస్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగు మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

రావు అన్నారు. ప్రభుత్వ పనితీరుపై హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. యంగ్ ఇండియా స్కూల్స్‌లో ఎవరికి ఎక్కువ టెండర్లు ఇచ్చారో అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. పరిపాలనలో ముఖ్యమంత్రికి పట్టు రావడం లేదని.. మేము ప్రతిపక్షంగా సక్సెస్ అయ్యామని పేర్కొన్నారు. ఖమ్మంకు కేటీఆర్ వెళ్లారు.. ఇప్పుడు స్థలాలు ఇస్తాం.. ఇండ్లు కట్టిస్తాం అన్నారు. నేను శారదా పీఠం వెళ్లాను.. అది ఆపుతున్నాం అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వెళ్లాం. వెంటనే ముఖ్యమంత్రి కూడా వెళ్లారు. హెల్త్ సిటీకి వెళ్లాం ప్రతి దానికి మేము వెళ్లాక స్పందిస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. జర్నలిస్టుల హెల్త్ స్కీంను గాలికి వదిలేశారని.. మేము ఉన్నప్పుడు ప్రత్యేక జీవో ఇచ్చాం. ఉద్యోగులకు ఎలా ఉండేదో అలానే జర్నలిస్టులకు ఉండేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మేనల్లుడి మనుషులు నియో పోలీస్‌లో అక్రమ మైనింగ్ చేస్తున్నారు. మొబైల్ క్రషింగ్ ప్లాంట్‌కు మాత్రమే నిబంధనలుండగా ఫిక్స్డ్ క్రషింగ్ ప్లాంట్ నియోపోలీస్‌లో పెట్టారు. ల్యాండ్ లీజుకు ఇస్తే 6 నుంచి 7 శాతం ఫీజు కట్టాలి. లెటర్‌లో పది ఎకరాలు ఇస్తే 15 ఎకరాల్లో మైనింగ్ జరుగుతోందని.. 15 లక్షల క్యూబిక్ మీటర్ల బండకు ఫీజు ఎగ్గొట్టారని హరీష్ రావు ఆరోపించారు.

## వినియోగదారులకు విద్యుత్ సేవలందించడంలో లైన్మెన్ ల పాత్ర అత్యంత కీలకం

**-మొగుళ్ళపల్లి విద్యుత్ ట్రాన్స్ కో ఇంచార్జీ ఏఈ సంజయ్**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి మార్చి 04 (పీపుల్స్ న్యూస్)** వినియోగదారులకు నిరంతరం విద్యుత్ సేవలు అందించడంలో లైన్మెన్ ల పాత్ర అత్యంత కీలకమని మొగుళ్ళపల్లి విద్యుత్ ట్రాన్స్ కో ఇంచార్జ్ ఏఈ సంజయ్ అన్నారు. బుధవారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రంలో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, డీఈ పాపిరెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ ట్రాన్స్ కో ఇంచార్జీ ఏఈ సంజయ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ లైన్మెన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అంకితభావంతో పనిచేస్తున్న లైన్మెన్ లకు జాతీయ లైన్మెన్ దివాస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతులకు, వినియోగదారులకు 24 గంటల పాటు విద్యుత్ సేవలందించేందుకు లైన్మెన్ ల పాత్ర ఎంతో కీలకమని, చలి, ఎండ, వాన కాలాలను లెక్క చేయకుండా.. వినియోగదారులకు నిరంతర విద్యుత్ సేవలందించడమే వారు లక్ష్యంగా పనిచేస్తారన్నారు. అనంతరం లైన్మెన్ లను , ఏఎల్ఎంలను , ఆర్టిజన్ కార్మికులను , అన్ మ్యాన్డ్ కార్మికులను , స్పాట్ బిల్డర్లను శాలువాలతో ఘనంగా సత్కరించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ యాదగిరి, లైన్ ఇన్స్పెక్టర్లు గుగులోతు శ్రీనివాస్ నాయక్, దశరథం, లైన్మెన్లు మచ్చ సత్యం, రేణికుంట్ల శ్రీనివాస్, అనిల్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కేసు నమోదు

**-బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు**




**మొగుళ్ళ పల్లి ప్రతినిధి మార్చి 04 (పీపుల్స్ న్యూస్):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల గ్రామం లో కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయ్యింది. బాధితురాలు ఈత ఓదమ్మ ఫిర్యాదు మేరకు భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరగాల అశోక్ తో కలిసి బుధవారం విచారణ నిమిత్తం సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ బోరగాల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల గ్రామానికి చెందిన ఈత ఓదమ్మ (60) కులం మాల, కాగా ఈనెల 2న గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లగా..అక్కడికి తనతో పాటు ఉపాధి హామీ పనులకు వచ్చిన లింగంపల్లి సునీత అనునామే తనను ఏందే మాల లంజముండ అంటూ అకారముగా బూతులు తిట్టిందని, అయినప్పటికీ నేను తన జోలికి పోకుండా ఈనెల 3న ఉదయాన గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో జరిగిన విషయాన్ని తెలుపుచుండగా..సదరు సునీత మరియు ఆమె భర్త రాయమల్లు అనువారు మళ్లీ ఏందే మాల లంజముండ అంటూ తనను బూతులు తిడుతూ..నకరాలు చేస్తున్నావు ఏందే మాల లంజముండ అంటూ పలుమార్లు కులం పేరుతో దూషిస్తూ..వారి కాళ్ల చెప్పులతో తనను విపరీతంగా కొడుతూ..తనపై దాడి చేయగా..తను పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందని, బుధవారం డీఎస్పీ సంపత్ రావుతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేసి బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బోరగాల అశోక్ తెలిపారు.

## సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు...


**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**సీఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**




**ఖమ్మం/ మార్చి 04/(పీపుల్స్ న్యూస్)**సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సీఎంఆర్ రైస్ డెలివరీ పై గోడౌన్ మేనేజర్ లు, ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఇంచార్జి లతో సమావేశం నిర్వహించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ఎస్.డబ్ల్యూ.సి. లకు సరఫరా చేసే ఏసికే సకాలంలో దింపేందుకు అవసరమైన మేర హామాలీ లను ఏర్పాటు చేయాలని అన్నారు. సిఎంఆర్ రైస్ డెలివరీ ఆలస్యం కాకుండా రైస్ మిల్లర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. గోడౌన్లకు వచ్చిన స్టాక్ ప్రకారం రైస్ మిల్లర్లకు సరిగ్గా రసీదులను పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్ సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, గోడౌన్ మేనేజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ వర్గానికి రాజ్యసభ సీటు కేటాయించాలని వినతి.




**కుత్బుల్లాపూర్, మార్చ్ 4 (పీపుల్స్ న్యూస్):** తెలంగాణ లో రాజ్యసభ సీట్లు రెండు ఖాళీ అవుతున్న తరుణంలో అత్యధిక జనాభా గల మాదిగ వర్గానికి ఒక రాజ్యసభ సీటు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎమ్మార్పీ ఎస్ఎంఎస్పీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత పార్లమెంట్ ఎలక్షన్లో ఒక్క ఎంపీ సీటు కూడా మాదిగలకు ఇవ్వలేదన్నారు. ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఒక ఎమ్మెల్సీ కూడా మాదిగ వర్గానికి కేటాయించలేదన్నారు. రాజ్యసభలో మాదిగ సామాజిక వర్గానికి కాంగ్రెస్ లో ఉన్న మాదిగ సామాజిక వర్గానికి రాజ్యసభ సీటు కేటాయించాలని రాహుల్ గాంధీ ని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జాతీయ నాయకులు ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ కేశపాద రామచందర్ మాదిగ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ, మహిళ నడిమిదోటి సలోమీ అధ్యక్షురాలు జిల్లా అధికార ప్రతినిధి సిల్వర్ శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ, నగేష్ మాదిగ , అంజి మాదిగ , సాయి మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాకులమర్రి దంపతులు -- సొంత ఖర్చుతో ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం

**ఏటూరునాగారం ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 04 (పీపుల్స్ న్యూస్)** రాజకీయాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదర్శంగా నిలిచారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో తాము గెలిచిన తర్వాత గ్రామంలోని రామాలయం వద్ద వెలసిన పుట్ట రూపంలో వెలసిన ఎల్లమ్మ తల్లికి గుడి కట్టిస్తామని వారు ప్రజలకు, అమ్మవారికి మాట ఇచ్చారు.ఆ మాటను తూచా తప్పకుండా పాటిస్తూ, నేడు ఆ ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సర్పంచ్ దంపతులు ఘనంగా శంకుస్థాపన చేయించారు.సొంత ఖర్చుతో నిర్మాణం ఎవరిపైనా భారం పడకుండా, చందాల జోలికి వెళ్లకుండా.. వారే స్వయంగా ఒప్పుకున్న ప్రకారం తమ సొంత నిధులతో ఈ ఆలయ నిర్మాణాన్ని చేపడుతున్నారు.వాగ్దాన పాలన ఎన్నికల ప్రచారంలో మొక్కుకున్న విధంగానే, పదవిలోకి వచ్చిన తర్వాత ఆ దైవ కార్యాన్ని పూర్తి చేసేందుకు శ్రీకారం చుట్టారు భక్తిశ్రద్ధలతో భూమి పూజ: రామాలయం వద్ద " పుట్ట రూపంలో వెలసిన" అమ్మవారికి భవ్యమైన ఆలయం నిర్మించాలని నిర్ణయించి, శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా



కాకులమర్రి లక్ష్మణ్ బాబు – శ్రీలత దంపతులు మాట్లాడుతూ.. "ఎన్నికల సమయంలో మేము అమ్మవారికి, ప్రజలకు ఒక మాట ఇచ్చాము. ఆ మాట ప్రకారం ఈరోజు గుడి కట్టించే భాగ్యం మాకు కలగడం సంతోషంగా ఉంది. మా సొంత కృషితోనే ఈ ఆలయాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తెస్తాము" అని ధీమా వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు,



కొండాయి చిన్ని ( నరసయ్య ), బాల్య రాజేష్, వెలకంటి శ్రీను, దాసరి కృష్ణ, సిసింద్రీ, జాడి రాజు, చిక్కుల విజయ్,దాసరి రాధాకృష్ణ,వెలకంటి వెంకటి మల్లు, దాసరి శ్రీమతి, ఇర్సువడ్ల సంతోష్, నాగరాజు, రాహుల్, గ్రామ పెద్దలు, భక్తులు ఏటూరునాగారం ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సర్పంచ్ దంపతులను అభినందించారు.

## వినియోగదారులకు విద్యుత్ సేవలందించడంలో లైన్మెన్ ల పాత్ర అత్యంత కీలకం



**ములుగు వెంకటాపూర్ మండలం విద్యుత్ ట్రాన్స్ కో ఇంచార్జీ ఏఈ రమేష్**

**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 04 (పీపుల్స్ న్యూస్):** వినియోగదారులకు నిరంతరం విద్యుత్ సేవలు అందించడంలో లైన్మెన్ ల పాత్ర అత్యంత కీలకమని వెంకటాపూర్ విద్యుత్ ట్రాన్స్ కో ఇంచార్జీ ఏఈ రమేష్ అన్నారు. బుధవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రంలో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఎస్సీ ఆనందం ఏడిఈ వేణుగోపాల్



డీఈ నాగేశ్వరరావు డిఈటి ఆదేశాల మేరకు విద్యుత్ ట్రాన్స్ కో ఇంచార్జీ ఏఈ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ లైన్మెన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అంకితభావంతో పనిచేస్తున్న లైన్మెన్ లకు జాతీయ లైన్మెన్ దివాస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతులకు, వినియోగదారులకు 24 గంటల పాటు విద్యుత్ సేవలందించేందుకు లైన్మెన్ ల పాత్ర ఎంతో కీలకమని, చలి, ఎండ, వాన కాలాలను లెక్క చేయకుండా.. వినియోగ



దారులకు నిరంతర విద్యుత్ సేవలందించడమే వారు లక్ష్యంగా పనిచేస్తారన్నారు. అనంతరం లైన్మెన్ లను , ఏఎల్ఎంలను , ఆర్టిజన్ కార్మికులను , అన్ మ్యాన్డ్ కార్మికులను , స్పాట్ బిల్డర్లను శాలువాలతో ఘనంగా సత్కరించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ ఐ ఉదయ భాస్కర్ లైన్ ఇన్స్పెక్టర్లు రమేష్ , లైన్మెన్లు , ఏ ఎల్ ఎం కృష్ణకర్ విద్యుత్ కట్టర్ మెన్ గోదరే సూరి బ్రేక్ డౌన్ బ్యాచి జిముడ రాజు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరికి.. మన రక్షకుడికి.. ప్రేమతో స్వాగతం

**ఏటూరునాగారం నూతన ఎస్ఐ మహేష్ కి మండల బి.ఆర్.ఎస్ పార్టీనాయకుల ఘన సన్మానం**

**ఏటూరు నాగారం ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 04 (పీపుల్స్ న్యూస్) :** ఏటూరునాగారం శాంతిభద్రతల పరిరక్షణకు కొత్త వెలుగులు నింపేందుకు, ఏటూరునాగారం మండల పోలీస్ స్టేషన్కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ మహేష్ ని మండల బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. స్టేషన్ ప్రాంగణంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, ఆత్మీయంగా సన్మానించి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు ఎస్ఐ తో మాట్లాడుతూ అధికారం అన్నది కుర్చీలో ఉండకూడదు, ప్రజల కష్టాలను తీర్చే గుండెల్లో ఉండాలి. మీరు ఖాకీ యూనిఫాంలో ఉన్న అధికారి మాత్రమే కాదు, మా ఊరి ప్రజల కంటిపాపలా రక్షణ ఇచ్చే ఒక ఆత్మీయ సోదరుడిలా నిలవాలి.చట్టం ముందు అందరూ సమానమే అని మీ కలం నిరూపించాలి.. అన్యాయం జరిగిన బాధితుడికి మీ చిరునవ్వు ఒక కొండంత ధైర్యాన్ని ఇవ్వాలి. అప్పుడే ఈ ఏటూరునాగారం




గడ్డపై మీ సంతకం చిరస్థాయిగా నిలిచిపోతుంది." పార్టీల కతీతంగా ప్రగతి బాటలో: "మండలంలో ప్రశాంతత విరాజిల్లినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది. అందుకే రాజకీయాలకు, పార్టీలకు, సిద్ధాంతాలకు అతీతంగా మేము మీ వెంటే ఉంటాం. పోలీసు యంత్రాంగం తీసుకునే ప్రతి మంచి నిర్ణయానికి, చేసే ప్రతి ప్రజాహిత పనికి మా పూర్తి సహకారం ఉంటుంది. ఒక కుటుంబంలా కలిసి మెలిసి పనిచేస్తూ, ఏటూరునాగారాన్ని అసాంఘిక కార్యకలాపాలు లేని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుకుందాం అని ఆత్మీయంగా పిలుపునిచ్చారు.పోలీసుల




సేవలు ముఖ్యంగా మండలంలోని పేద ప్రజలు ఏ ఆపద వచ్చినా సంకోచం లేకుండా పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కేలా, వారితో మీరు స్నేహపూర్వకంగా ఉంటూ భరోసా కల్పించాలని నాయకులు కోరారు.యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా వారి భవిష్యత్తును కాపాడాలని, శాంతిని విచ్ఛిన్నం చేసే శక్తుల పట్ల కఠినంగా ఉంటూనే, సామాన్యుల పట్ల మృదువుగా వ్యవహరించాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు సభ్యులు అనుబంధ సంఘాల ప్రతినిధులు, ఆత్మీయ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉపాధి హామీ పనిలో ఫోటో విధానాన్ని రద్దు చేయాలి

**ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి.**

**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 03 (పీపుల్స్ న్యూస్):**మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనిలో ఫోటో విధానాన్ని రద్దు చేసి ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి ములుగు జిల్లా కేంద్రంలో పలు మండలాల ఉపాధి హామీ కూలీలు ఉదయం, సాయంత్రం ఫోటో విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని చేసే కూలీలకు హాజరు ఉండాలి కానీ ఫోటోలు తీసివేయాలని ఎన్.ఎం.ఎం.ఎస్ వ్యవస్థను రద్దు చేసి పనికి తగ్గ వేతనం అందించాలని వారు అన్నారు.2006 లో కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడితో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి కొత్తగా వి బీజీ రాంజీ చట్టాన్ని తీసుకొచ్చిందని వారు విమర్శించారు.ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వారు అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లుగా 125 రోజుల పని రోజులు కల్పించాలంటే సంవత్సరానికి 3 లక్షల కోట్లు బడ్జెట్లో కేటాయించాలని వారు కోరారు . కానీ కేంద్ర ప్రభుత్వం నామమాత్రంగా 95 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని 125 రోజుల పని దినాలకు ఆ బడ్జెట్ సరిపోదన్నారు. సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని రోజుకు కూలి 500 ఇవ్వాలన్నారు. కూలీలకు ప్రతి సంవత్సరం పార గడ్డపార





తట్టలు టెంట్లు ఇవ్వాలని చట్టంలో ఉన్న ఇవి ఎక్కడ అమలు కావడం లేదని తెలిపారు. జిల్లాలో సుదీర్ఘకాలం ఒకే మండలంలో ఏపీవోలు పనిచేయడం వల్ల ఉపాధి హామీ కూలీల కష్ట సుఖాలను వారి సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుదీర్ఘకాలం ఒకే మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని అధికారులు బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పలు గ్రామలా కూలీలు తదితరులు పాల్గొన్నారు.





# శెభాష్ నార్సింగి పోలీస్!

## ఆచూకీ లభ్యం.. బాలుడు క్షేమం.




**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో,మార్చ్ 4 (పీపుల్స్ న్యూస్) :** గండిపేటలోని గండి మైసమ్మ ఆలయ పరిసరాల్లో తప్పిపోయిన బాలుడిని (3) నార్సింగి పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి ప్రాణాలతో కాపాడారు. నిన్న సాయంత్రం తెల్లాపూర్ గ్రామానికి చెందిన వడ్డే వెంకటేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనానికి వచ్చారు. ఆలయ సమీపంలో వెంకటేష్ ముఖం కడుక్కుంటున్న సమయంలో, పక్కనే ఉన్న ఆయన కుమారుడు అభిమన్యు అదృశ్యమయ్యాడు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఘటన తీవ్రతను గుర్తించిన నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణా రెడ్డి వెంటనే నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఆలయ పరిసరాల్లోని ప్రతి ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించగా, సమీపంలోని పొదల్లో బాలుడు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీధి కుక్కలు బాలుడిని పొదల్లోకి లాక్కెళ్లినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ దాడిలో బాలుడికి స్వల్ప గాయాలు కావడంతో వెంటనే కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించి సకాలంలో వైద్య సాయం అందించారు. ప్రస్తుతం బాలుడు క్షేమంగా ఉన్నాడని, సకాలంలో స్పందించి తమ కుమారుడిని ఆచూకీని గుర్తించి, ప్రాణాపాయం నుంచి తప్పించిన పోలీసు బృందాన్ని బాలుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అభినందించారు. భక్తులు తమ పిల్లలు, విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# అమ్మ లక్ష్మి -- నాన్న రమేష్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు.



**కుత్బుల్లాపూర్ : మార్చ్ 4 (పీపుల్స్ న్యూస్)** లక్ష్మి--రమేష్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి నలుగురు కుమార్తెలు తల్లిదండ్రులపై తమ అపారమైన ప్రేమను, కృతజ్ఞతను హృదయపూర్వక సందేశంగా వ్యక్తం చేశారు. "ప్రియమైన అమ్మా నాన్న... మీ ఇద్దరి ప్రేమ మా జీవితానికి ఆశ్రయం. మీ నవ్వులు మా ఇంటి ఆనందం. మీ అండ మా బలం" అంటూ ప్రారంభమైన వారి సందేశం అందరినీ భావోద్వేగానికి గురి చేసింది. అమ్మ లక్ష్మి మమత, త్యాగం, కష్టపడే స్వభావం తమకు జీవితం పట్ల ప్రేమను నేర్పిందని, నాన్న రమేష్ బాధ్యత, సహనం, ప్రేమ తమ హృదయాల్లో చెరిగిపోని గుర్తులుగా నిలిచాయని వారు పేర్కొన్నారు. ఇద్దరి అనుబంధం నిజమైన ప్రేమకు నిదర్శనమని, ఒకరికి ఒకరు అండగా నిలుస్తూ తమ నాలుగు కుమార్తెలకు జీవితంలో మార్గదర్శకులుగా నిలిచారని వారు తెలిపారు. "మీలాంటి తల్లిదండ్రులు దొరకడం మా పూర్వజన్మ సుకృతం" అంటూ వారు గర్వంగా పేర్కొన్నారు. ఇకపై కూడా లక్ష్మి--రమేష్ దంపతులు ఆరోగ్యంగా, ఆనందంగా, పరస్పరం తోడుగా జీవించాలని, వారి ప్రేమ ప్రతి రోజూ మరింత బలపడాలని కుమార్తెలు ఆకాంక్షించారు.

# యాపిల్, బంగాళదుంపలు కట్ చేసిన కాసేపటికే నల్లగా ఎందుకు మారుతాయంటే..



పండ్లు, కూరగాయలు కోసిన తర్వాత వాటి రంగు మారడం సహజమైన ప్రక్రియ అయినప్పటికీ దీని వల్ల వంట ప్రక్రియ ఆలస్యమవుతుంటుంది. ముఖ్యంగా బంగాళాదుంపలు, యాపిల్ కోసిన తర్వాత తక్కువ సమయంలోనే నల్లగా మారుతాయి. కానీ దీని వెనుక ఉన్న ఖచ్చితమైన కారణాన్ని, ఇవి నల్లగా మారకుండా నిరోధించడానికి ఏం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం..బంగాళాదుంపలు, యాపిల్‌లలో నల్లగా మారే ప్రక్రియను శాస్త్రీయంగా ఎంజైమాటిక్ బ్రౌనింగ్ అంటారు. బంగాళాదుంపలు, యాపిల్ పండ్లలో 'పాలీఫినాల్ ఆక్సిడేస్' అనే ఎంజైమ్ ఉంటుంది. ఈ ఎంజైమ్ కోసే వరకు కణాల లోపల సురక్షితంగా ఉంటుంది. అయితే కోసిన తర్వాత, ఈ కణాలు గాలిలోని ఆక్సిజన్‌తో సంబంధంలోకి వస్తాయి. ఆక్సిజన్, ఎంజైమ్‌ల మధ్య రసాయన ప్రతిచర్య మెలనిన్ అనే వర్ణద్రవ్యాన్ని ఉత్పత్తి చేస్తుంది. దీని వలన కోసిన ప్రాంతం నల్లగా లేదా గోధుమ రంగులో కనిపిస్తుంది. కట్ చేసిన బంగాళాదుంపలు, యాపిల్‌లు తాజాగా ఉంచడానికి మీరు ఖచ్చితంగా ఇంట్లో కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. బంగాళాదుంపలను కోసిన వెంటనే చల్లటి నీటిలో నానబెట్టాలి. ఇది గాలితో వాటి సంబంధాన్ని తెంచుకుంటుంది. దీంతో నల్లగా మారకుండా నిరోధిస్తుంది. ఇది సులభమైన చిట్కా.యాపిల్ కోసి తర్వాత తినాలనుకుంటే ముక్కలపై కొంచెం నిమ్మరసం రాయాలి. నిమ్మకాయలోని విటమిన్ సి (యాంటీఆక్సిడెంట్) ఆక్సీకరణ ప్రక్రియను నెమ్మదిస్తుంది. అలాగే, ఒక గిన్నెలో నీళ్లు తీసుకుని దానికి చిటికెడు ఉప్పు వేయాలి. అందులో బంగాళాదుంప లేదా యాపిల్ ముక్కలను ఉంచాలి. దీనివల్ల రంగు మారదు. యాపిల్‌ఎక్కువసేపు తాజాగా ఉంచాలనుకుంటే, రెండు కప్పుల నీటిలో రెండు టేబుల్ స్పూన్ల తేనె కలిపి అందులో యాపిల్ ముక్కలను ఉంచాలి. దాదాపు 3-5 నిమిషాల తర్వాత ముక్కలను తొలగించాలి. అలాగే కోసిన పండ్లను వెంటనే ఉపయోగించకూడదనుకుంటే, వాటిని క్లాంగ్ ఫిల్మ్‌తో గట్టిగా చుట్టండి లేదా రిఫ్రిజిరేటర్‌లో గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేయండి.దీనితో పాటు బంగాళాదుంపలు లేదా యాపిల్ నల్లబడకుండా ఆపాలనుకుంటే ఒక గిన్నెలో నీరు తీసుకొని దానికి ఒక చెంచా వెనిగర్ కలపండి. కట్ చేసిన బంగాళాదుంపలు లేదా యాపిల్ ముక్కలను ఈ నీటిలో 2-3 నిమిషాలు ముంచండి. ఇది వాటి రంగును తెల్లగా, చాలా కాలం పాటు తాజాగా ఉంచుతుంది. కానీ తినడానికి లేదా వంట చేయడానికి ముందు వాటిని ఒకసారి సాధారణ నీటితో శుభ్రం చేసుకోవడం మంచిది.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక**
**అయిదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్**
**ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ**
**ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమం**
**మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమం**
**మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమం**
**జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**








**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 04 (పీపుల్స్ న్యూస్) :**మార్చి 6వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుధవారంరాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన... ప్రగతి ప్రణాళికలు కార్యాచరణ అమలుపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, ప్రణాళిక, ఇరిగేషన్, హోం, రవాణా, వ్యవసాయం, ఉద్యానవన,విద్య,వైద్య,మహిళా శిశు సంక్షేమ, హౌసింగ్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. అయిదు దశల్లో అమలు చేయనున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ క్షుణ్ణంగా వివరించారు. ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడం, సేవలను సమర్థవంతంగా అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు .గ్రామ పంచాయతీ నుంచి జిల్లా స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజారోగ్యం,రోడ్డు భద్రతా చర్యలు,వివిధ వర్గాల వారి సంక్షేమం,కల్తీ కల్లు,మత్తు పదార్థాల నిరోధానికి చేపట్టాల్సిన పకడ్బందీ చర్యలు, రైతు సంక్షేమం..వ్యవసాయం,విద్య, యువత.. క్రీడలు, మహిళల అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచిం చారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖల అధికారులు,తహసీల్దార్లు,ఎంపీడీవోలు,ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు

# కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ లావణ భూమిని కాపాడాలని ఎమ్మార్వోకు వినతి



**కుత్బుల్లాపూర్,మార్చ్ 4 (పీపుల్స్ న్యూస్) :**నిజాంపేట్ గ్రామం సర్వే నెంబర్లు 233/21, 22, 23, 24, 25, 26లలో ఉన్న సుమారు 15 ఎకరాల ప్రభుత్వ లావణ భూమి అక్రమణకు గురికాకుండా కాపాడాలని ఆకుల సతీష్ అన్నారు. నిజాంపేట్ గ్రామం సర్వే నెంబర్లు 233/21, 22, 23, 24, 25, 26లలో15 ఎకరాల ప్రభుత్వ లావణ భూమిలో భారీ అక్రమాల ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తూ బుధవారం బాచుపల్లి ఎమ్మార్వో వాణిరెడ్డి కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్లలో(233/22) సుమారు 2 ఎకరాల ప్రభుత్వ భూమిని తప్పుడు ఎన్ఓసి ఆధారంగా కల్వకుంట్ల కన్నారావు 2023లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. మిగిలిన 13 ఎకరాల ప్రభుత్వ లావణ భూమిని(233/23,24,25,26,27) అధికార పార్టీ నేతల సహకారంతో ఇద్దరు పెద్ద బిల్డర్లు రూ.5 కోట్ల టోకెన్ అమౌంట్ చెల్లించి త్వరలో స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఈ విషయంపై సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశామన్నారు. సుమారు రూ.300 కోట్ల విలువైన ఈ 13 ఎకరాల ప్రధాన రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రైవేట్ వ్యక్తులు హైకోర్టులో పలు పిటిషన్లు పెండింగ్‌లో ఉంచారని,గతంలో కల్వకుంట్ల కన్నారావు ఎకరం పైచిలుకు భూమిని ఆక్రమించుకున్నారని,ప్రస్తుతం మిగిలిన 13 ఎకరాల భూమిని నిర్మాణానికి అనుకూలంగా చేస్తామని అధికార పార్టీ నేతలు హామీ ఇవ్వడంతో ఇద్దరు బడా బిల్డర్లు రూ.5 కోట్ల టోకెన్ చెల్లించినట్లు సమాచారం ఉందన్నారు. వెంటనే చిన్నచిన్న షెడ్లు/డబ్బాలు తొలగించి ప్రభుత్వ భూమి మరింత ఆక్రమణకు గురికాకుండా హైడ్రా ద్వారా ఫెన్సింగ్ వేయాలన్నారు. కోర్టులో సరైన కౌంటర్లు దాఖలు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలన్నారు. ఈ స్థలాన్ని నిజాంపేట్ సర్కిల్ ప్రజల కోసం స్టేడియం, ప్రభుత్వ ఆసుపత్రి లేదా కాలేజీ నిర్మాణానికి కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, అరుణ్ రావు, నవీన్, రమేష్, పాండు తదితరులు పాల్గొన్నారు

# కల్తీ నెయ్యి తయారీ కేంద్రంపై టాస్క్ ఫోర్స్, మాసబ్ ట్యాంక్ పోలీసుల ఉమ్మడి దాడి

**భారీ మొత్తంలో కల్తీ నెయ్యి ,**
**తయారీ సామగ్రిని స్వాధీనం.**





**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో,మార్చ్ 4 (పీపుల్స్ న్యూస్) :** , భోలానగర్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న "ఫ్రైడ్ డెయిరీ" కల్తీ నెయ్యి తయారీ కేంద్రంపై టాస్క్ ఫోర్స్ , మాసబ్ ట్యాంక్ పోలీసుల ఉమ్మడి దాడి చేసి వ్యక్తిని అరెస్ట్ చేసి, భారీ మొత్తంలో కల్తీ నెయ్యి , తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం.... బంజారాహిల్స్ రోడ్ నెం. 12 , : భోలా నగర్ కు చెందిన మొహమ్మద్ జునైద్ హుస్సేన్ (26) ఇతను సదరు డెయిరీ యూనిట్ యజమాని లైసెన్స్ కలిగి ఉన్నప్పటికీ, అక్రమ సంపాదన కోసం ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నాడు. ఇతను తక్కువ నాణ్యత కలిగిన పామ్ ఆయిల్, వనస్పతి (డాల్డా) , ఇతర హానికరమైన పదార్థాలను ఆవు మరియు గేదె మీగడలో కలిపి కల్తీ నెయ్యిని తయారు చేస్తున్నాడు. ఇలా తయారు చేసిన కల్తీ నెయ్యిని అసలైన నెయ్యిగా నమ్మిస్తూ ప్రజలకు, హోటళ్లకు మరియు శుభకార్యాల నిర్వాహకులకు విక్రయిస్తున్నాడు. ఇది ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగిస్తోంది.విశ్వసనీయ సమాచారం మేరకు కమిషనర్స్ టాస్క్ ఫోర్స్ (గోల్కొండ టీమ్) మరియు మాసబ్ ట్యాంక్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడిలో బంజారాహిల్స్ పరిధిలోని రోడ్ నంబర్ 12 లోని తయారీ కేంద్రాన్ని సీజ్ చేశారుపోలీసులు జరిపిన ఈ దాడిలో సుమారు రూ. 18,26,679/- విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ప్రధానంగా 460 కేజీల కల్తీ నెయ్యి, 70 కేజీల కల్తీ మిశ్రమ నెయ్యితో పాటు భారీ స్థాయిలో కల్తీకి ఉపయోగించే 2,090 కేజీల ఆవు మీగడ మరియు 1,170 కేజీల గేదె మీగడ ఉన్నాయి నెయ్యి కల్తీ కోసం ఉపయోగిస్తున్న 28 డబ్బాల (తలా 15 కేజీలు) రుచి గోల్డ్ డాల్డా, ఇతర ఖాళీ డబ్బాలు , ఉపయోగించిన ఆయిల్ ప్యాకెట్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తయారీకి వినియోగిస్తున్న 2 బాయిలర్లు, ఒక పుషింగ్ మిషన్, ఒక ప్యాకింగ్ మిషన్, రెండు వెయిటింగ్ మిషన్లు, 4 గ్యాస్ సిలిండర్లు మరియు నెయ్యి నిల్వ ఉంచిన సుమారు 70 రకాల చిన్న, పెద్ద బేసన్లు, ఖాళీ డ్రమ్ములు , ప్యాకింగ్ కవర్లను పోలీసులు సీజ్ చేశారు.

# నిషేధిత ఎండిఎంఎ డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నింధితులు అరెస్టు



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో,మార్చ్ 4 (పీపుల్స్ న్యూస్) :** నిషేధిత ఎండిఎంఎ డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. మియాపూర్ ఇన్ స్పెక్టర్ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.... మియాపూర్ ఇన్ స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం మధ్యాహ్నం విశ్వంభర కాలనీ పార్క్ సమీపంలో ఒక వోక్స్ వ్యాగన్ కారులో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందిందన్నారు. దీనిపై వెంటనే స్పందించిన మియాపూర్ పోలీస్, మాదాపూర్ ఎస్ఓటి బృందం మధ్యాహ్నం 2.50 గంటల సమయంలో అక్కడికి చేరుకుని సదరు వాహనాన్ని తనిఖీ చేశారు.పోలీసులను గమనించి నిందితులు పారిపోయే ప్రయత్నం చేయగా, వారిని చేజ్ చేసి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నామన్నారు. వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, కార్ డ్యాష్ బోర్డ్‌లోని జిప్‌లాక్ కవర్‌లో తెల్లటి క్రిస్టలైన్ పదార్థం లభ్యమైందన్నారు. డ్రగ్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా అది 12.6 గ్రాముల ఎండిఎంఎ గా నిర్ధారణ అయిందని తెలిపారు. నిందితులు బేరి హనుమంతు (27), భూమని మహేష్ (26), కాసం ఆదర్శ్ (28)లను అరెస్ట్ చేసి విచారించగా, వారు బెంగళూరు నుంచి ఈ డ్రగ్స్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో అధిక లాభాలకు విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. నిందితుల నుంచి డ్రగ్స్‌తో పాటు, ఒక వోక్స్ వ్యాగన్ కారు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రస్తుతం నిందితులపై ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, ఈ డ్రగ్ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ కూకట్‌పల్లి జోన్ అదనపు డీసీపీ ఎం. సుదర్శన్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించామన్నారు.డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను నాశనం చేస్తోందన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగం గురించి మీకు ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

## బౌరంపేట 472 ప్రభుత్వ భూమి

# కబ్జా యత్నం



### క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానికుల డిమాండ్. రెవెన్యూ అధికారులను మేనేజ్ చేశాను అంటూ ప్రచారం.





**కుత్బుల్లాపూర్ : మార్చ్ 4 (పీపుల్స్ న్యూస్)**
బౌరంపేట గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా యత్నం కలకలం రేపుతోంది. దుండిగల్ గండి మైసమ్మ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 472లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఓ వ్యక్తి అక్రమంగా ఆక్రమించి గదుల నిర్మాణానికి యత్నిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.స్థానికుల సమాచారం ప్రకారం, ప్రభుత్వ భూమిలో ఇప్పటికే నిర్మాణ సామాగ్రిని దింపి గదులు నిర్మించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇం తవరకు రెవెన్యూ అధికారులు ఈ వ్యవహారాన్ని గుర్తించక పోవడం లేదా స్పందించకపోవడం గమనార్హంగా మారింది. బహిరంగంగా కబ్జా జరుగుతున్నప్పటికీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వ స్థలాలు ప్రజల అవసరాల కోసం కేటాయించబడినవని, అలాంటి భూములను వ్యక్తిగత ప్రయోజనాల కోసం కబ్జా చేయడం చట్ట విరుద్ధమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కోట్ల విలువ చేసే భూములపై కన్నేసి కొందరు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు.ఈ ఘటనపై తక్షణమే దర్యాప్తు చేసి, అక్రమ నిర్మాణాలను నిలిపివేసి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందా? లేక ఇలాంటి కబ్జాలు మరింత పెరుగుతాయా? అనే సందేహాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.

**రెవిన్యూ అధికారులను “మేనేజ్” చేశాడని ప్రచారం.**
బౌరంపేట సర్వే నంబర్ 472లో ప్రభుత్వ భూముల కబ్జా వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఓ కబ్జారాయుడు తాను రెవిన్యూ అధికారులను “మేనేజ్” చేసుకున్నానని బహిరంగంగా చెప్పుకుంటూ అక్రమ నిర్మాణాలకు తెగబడుతున్నట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలు స్థానిక ప్రజల్లో తీవ్ర ఆవేదన, ఆగ్రహానికి దారితీశాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉండగా, కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా కబ్జాదారులు మరింత ధైర్యంగా ముందుకు సాగుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాలు క్రమంగా ప్రైవేటు చేతుల్లోకి వెళ్లిపోతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.“అధికారులను మేనేజ్ చేశాం” అనే మాటలు వినిపించడం పరిస్థితిని మరింత ఆందోళనకరంగా మారుస్తోందని వారు అంటున్నారు.ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవిన్యూ యంత్రాంగం కీలక పాత్ర పోషించాల్సి ఉంది. కానీ ఇలాంటి ఘటనలు వెలుగులోకి రావడం వల్ల ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటం ప్రతి అధికారికి విధి, అదే సమయంలో ప్రజల ఆస్తి కూడా కావడంతో వాటి రక్షణలో నిర్లక్ష్యం అనర్హమని వారు స్పష్టం చేస్తున్నారు.

## హోలీ సంబరాల్లో

# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

### పటాన్చెరువు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే







**పటాన్ చెరు : మార్చ్ 4 (పీపుల్స్ న్యూస్)**
పటాన్ చెరువు నియోజకవర్గంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. రంగుల పండుగగా పేరుగాంచిన హోలీ సందర్భంగా పట్టణం అంతటా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.హోలీ వేడుక సందర్భంగా పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) పటాన్ చెరువు ప్రాంతంలో లో జరిగిన వేడుకల్లో పాల్గొని ప్రజలతో కలిసి హోలీ సంబరాల్లో మమేకమయ్యారు. రంగులు చల్లుకుంటూ స్థానికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.బీరంగూడకు చెందిన కుమవత్ మార్వాడి సమాజం ఆధ్వర్యంలోని బృందం ఎమ్మెల్యేను కలిసి సంప్రదాయ పద్ధతిలో హోలీ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సాంప్రదాయ గీతాలు, నృత్యాలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హోలీ పండుగ మనందరి జీవితాల్లో ఐక్యత, స్నేహం, ప్రేమ, ఆనందాలను నింపాలని ఆకాంక్షించారు. సామాజిక సౌహార్దాన్ని మరింత బలోపేతం చేసే పండుగగా హోలీ నిలవాలని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలిపారు.



## బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణం

# కలకలం..




### గ్రామ పంచాయతీ అనుమతులతో బారి షెడ్. పక్కనే బామన చెరువు..




**జిన్నారం : మార్చ్ 4 (పీపుల్స్ న్యూస్)** గడ్డపోతారం మున్సిపాలిటీలో బఫర్ జోన్‌లో భారీ షెడ్ నిర్మాణం జరుగుతుండటంపై స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది. మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ గ్రామ పంచాయతీ అనుమతితో పనులు చేపట్టడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల వివరాల ప్రకారం, నిర్మాణం జరుగుతున్న ప్రదేశం మున్సిపాలిటీ పరిధిలో ఉండగా, సంబంధిత మున్సిపల్ అధికారుల అనుమతి లేకుండా గ్రామ పంచాయతీ అనుమతిని చూపిస్తూ షెడ్ నిర్మాణం కొనసాగిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా, నిర్మాణ స్థలం పక్కనే ఉన్న బామన కుంట చెరువు సమీపంలో ఈ పనులు సాగుతున్నాయి. చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) బఫర్ జోన్ పరిధిలోనే నిర్మాణం జరుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. చెరువు పరిరక్షణ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.


ఇండస్ట్రియల్ ప్రాంతంలో నిర్వహించాల్సిన కార్యకలాపాలను నివాస ప్రాంతమైన గడ్డపోతారంలో నిర్వహించడానికి ప్రయత్నించడం పట్ల కూడా ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో పర్యావరణానికి, స్థానిక నివాసితులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సహజ సిద్ధమైన చెరువు ఇక్కడ నిర్మించబోయే కంపెనీ వలన కలుషితం అయ్యే అవకాశం కూడఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.



ఈ అంశంపై మున్సిపల్ అధికారులు స్పందించి పూర్తి స్థాయి సర్వే నిర్వహించి, అనుమతుల నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే నిర్మాణాన్ని నిలిపివేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మాది పాలు తేనె సంబంధం

**బెంగళూరు:** డీకే శివ కుమార్‌తో తనది పాలు, తేనె సంబంధం అని తమ నెవరూ విడదీయలేరని సీఎం సిద్ధరామయ్య అన్నారు. ఉపముఖ్యమంత్రి డీకేపై నిఘా పెట్టేందుకు ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని ప్రతిపక్షనేత అశోక్, కేంద్రమంత్రి కుమారస్వామి ఆరోపణలపై సీఎం మండిపడ్డారు. తానెందుకు డీసీఎం ఫోన్ ట్యాప్ చేస్తానన్నారు. మేమిద్దరం బాగున్నామని, మా బంధం చెడపకండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను దొంగనై ఇతరులను నమ్మడం లేదనే సామెతలా....డీకే శివకుమార్ ఫోన్ నేనెందుకు ట్యాప్ చేస్తా ..?కేంద్ర మంత్రి కుమారస్వామిపై సీఎం సిద్ధరామయ్య ఆగ్రహం ఇవో అసంతృప్తి వ్యాఖ్యలన్నారు. ఆరోపణలపై సీఎం ఒక ప్రకటన విడుదల చేశారు.తనతో డీకే శివకుమార్ సంబంధం బాగుందని, వారు ఎంతగా పులుపు నింపాలన్నా సాధ్యం కాదని, మాది పాలూ, తేనెలాంటి సంబంధం అన్నారు. ఆరోపణలు చేసినవారు ఒకరు ముఖ్యమంత్రి, మరొకరు డీసీఎం, హోం మంత్రిగా వ్యవహరించిన వారన్నారు. ఇంటెలిజెన్స్ వారి పాలనలోనూ ముఖ్యమంత్రి వద్దే ఉండేదని, ప్రస్తుత ఆరోపణలు వారి అనుభవమా అని ప్రశ్నించారు. మాది ప్రజాస్వామ్యం కల్గిన కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రధాని ఎదుట నోరు తెరిచేందుకు, కాళ్లు, చేతులు వణికేలాంటి బీజేపీ కాదని, కుటుంబ ఆధిపత్యం కల్గిన జేడీఎస్ కూడా కాదన్నారు.మా ఎమ్మెల్యేలు ఎవరూ నాకూ లేదా డీసీఎం



డీకే శివకుమార్‌కు అనుచరులు కాదని, అందరూ కాంగ్రెస్ వారే అన్నారు. పార్టీ క్రమశిక్షణకు అనుగుణంగా వ్యక్తిగత అభిప్రాయంతోపాటు విందుల్లో పాల్గొనే స్వాతంత్ర్యం వారికి ఉందన్నారు. మా పార్టీ అధిష్ఠానం నిర్ణయాన్ని నేను లేదా డీకే శివకుమార్ శిరసా వహిస్తామన్నారు. శివకుమార్ ఒక క్రమశిణ కల్గిన కాంగ్రెస్ వాది అని, తప్పుడు కేసులతో జైలుకు పంపినా భయపడింది లేదన్నారు. ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నా కాంగ్రెస్ వారికి కట్టుబడ్డారన్నారు. ఆపరేషన్ కమల, రిసార్టు రాజకీయాలు, తప్పుడు ఆరోపణలు ఎవరి కాలంలో జరిగాయనేది పరిశీలించుకోవచ్చునన్నారు. 2018లో కుమారస్వామి సీఎంగా ఉన్నప్పుడు ఆదిచుంచనగిరి మఠాధిపతి నిర్మలానం ద నాథస్వామి ఫోన్ ట్యాపింగ్ చేశారని, ప్రస్తుత రాజకీయ మిత్రుడు విజయేంద్ర ఆరోపిం చారన్నారు. దర్యాప్తు చేసిన సీబీఐ కేవలం ఒక స్వామిజీది కాదని, ఏడుగురు మఠాధిపతుల ఫోన్లు ట్యాపింగ్ అయినట్టు తెలిపిందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు సీఐబీ, ఐటీ, ఈడీలను దుర్వినియోగం చేశారనే ఆరోపణలు ఎవరికి ఉన్నాయన్నారు. కుమారస్వామికి ఈ గూఢచర్య పాఠాలు తండ్రి చెప్పి ఉండవచ్చునన్నారు. దేవేగౌడను కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రిని చేస్తే అప్పటి పార్టీ అధ్యక్షుడు సీతారాం కేసరికి వ్యతిరేకంగా గూఢచర్యం జరిపినందుకే కాంగ్రెస్ మద్దతు ఉపసంహరించుకుందన్నారు. కుమారస్వామి, అశోక్ కుట్రపూరిత రాజకీయాలు మానుకోవాలన్నారు.

## రాజీనామా దిశగా నితీశ్ కుమార్.. రాజ్యసభలో అడుగుపెట్టే అవకాశం



**పాట్నా:** బిహార్ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోనున్నట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేసి రాజ్యసభలో అడుగుపెట్టే అవకాశాలున్నాయని, నితీశ్ తనయుడు నిషాంత్ కుమార్ బిహార్ ఉప ముఖ్యమంత్రి అవుతారని ప్రచారం జరుగుతోంది. తద్వారా నితీశ్ కుమార్ స్థానంలో బీజేపీ తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిగా నియమించే అవకాశం ఉందని చెబుతున్నారు.కాగా, నిషాంత్ కుమార్‌ను రాజ్యసభకు నామినేట్ చేయవచ్చనే ప్రచారం కూడా ఇంతకుముందు జరిగింది. అయితే ఇంతవరకూ ఆయన అభ్యర్థిత్వానికి సంబంధించి ఎలాంటి డాక్యుమెంట్లు సిద్ధం కాలేదు. నిషాంత్ కుమార్ యాక్టివ్ పాలిటిక్స్‌లోకి అడుగుపెట్టడం ఖాయమని మాత్రం జేడీయూ వర్గాలు చెబుతున్నాయి. బిహార్‌లో 5 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. జేడీయూ రెండు స్థానాలకు గెలుచుకునే అవకాశం ఉంది. జేడీయూ శాసనసభా పక్షం కూడా గురువారంనాడు సమావేశమవుతోంది. ఈ సమావేశంలో నితీశ్ కేంద్రంలో ప్రధాన పాత్ర పోషించడానికి అంగీకరించే విషయంపై చర్చ జరగవచ్చని తెలుస్తోంది.ఇటీవల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200 సీట్లకు పైగా స్థానాలను గెలుచుకుని విజయకేతనం ఎగురవేసింది. బీజేపీ 89 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలిచింది. మిత్రపక్షమైన జేడీయూ 85 స్థానాలతో రెండో స్థానంలోనూ, లోక్‌జన్‌శక్తి పార్టీ (రామ్‌విలాస్) 19 స్థానాలతో మూడో స్థానంలోనూ నిలిచాయి.

## యుద్ధం ఎఫెక్ట్: సముద్ర మార్గాల్లో చిక్కుకుపోయిన 37 భారత నౌకలు, 1,109 మంది నావికులు


**న్యూ ఢిల్లీ :**పశ్చిమ ఆసియాలో అమెరికా, ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ప్రపంచ రవాణాకు కీలకమైన హర్ముజ్ జలసంధి మూతపడటంతో అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ ప్రాంతాల్లో సుమారు 37 భారత నౌకలు నిలిచిపోయాయి. వీటిలో 1,109 మంది నావికులు ఉన్నట్లు కేంద్ర వర్గాలు తెలిపారు.వీటిలో కొన్ని నౌకలు ముడి చమురు, ాచీ+ని ఇండియన్? పోర్ట్?లకు రవాణా చేస్తున్నాయి. మరి కొన్ని గల్ఫ్ దేశాల నుంచి పెట్రోలియం ఉత్పత్తులను తీసుకొచ్చేందుకు వెళ్తున్నాయి. కాగా, హర్మూజ్ జలసంధి మూసివేయడంతో రవాణాకు పూర్తిగా అంతరాయం కలిగింది. ఈ నేపథ్యంలో, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఆయా కంపెనీలతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని సమీక్షిస్తోంది. భారతీయ నావికుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల పశ్చిమాసియాలో తలెత్తిన ఘర్షణల కారణంగా ముగ్గురు భారతీయ నావికులు మరణించారు.భారత్ తన చమురు అవసరాల్లో ఎక్కువ భాగం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. ఈ క్రమంలో పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ ప్రాంతాల్లో చిక్కుకుపోయిన 37 నౌకల్లో అత్యధిక శాతం ముడి చమురును, ఎల్‌ఎన్‌జీని తీసుకొస్తున్నాయి. మరికొన్ని నౌకలు పెట్రోలియం ఉత్ప త్తులను తీసుకురావడానికి గల్ఫ్ దేశాల వైపు వెళ్తుండగా మధ్యలోనే నిలిచిపోయాయి. ఈ నౌకల రాకపోకలు ఆగిపోవడం వల్ల రాబోయే రోజుల్లో దేశీయంగా ఇంధన ధరలపై ప్రభావం పడే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.క్విక్ రెస్పాన్స్ టీమ్? ఏర్పాటుసముద్ర మార్గాల్లో తీవ్రతను గమనించిన కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. కేంద్ర షిప్పింగ్, ఓడరేవుల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నౌకాయాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో క్విక్ రెస్పాన్స్ టీమ్?ను ఏర్పాటు చేశారు. ఇది వివిధ అథారిటీల మధ్య సమన్వయం చేస్తూ, నావికులు, వారి కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని ఈ టీమ్ అందించనుంది.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీఎస్) నిరంతరం షిప్పింగ్ కంపెనీలతో టచ్‌లో ఉంటూ



నౌకల కదలికలను ట్రాక్ చేస్తుంది. నావికుల కుటుంబాల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను రిక్రూట్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్ లైసెన్సీల (ఆర్పీఎల్ఎస్) అందుబాటులోకి తెచ్చారు.భారత మిషన్లతో సన్నిహిత సమన్వయంఇదిలా ఉండగా, కేంద్రం నౌకాదళాన్ని కూడా అప్రమత్తం చేసింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో భారత వాణిజ్య నౌకలకు రక్షణ కల్పించేందుకు 'ఆపరేషన్ సంకల్ప్' వంటి చర్యలను వేగవంతం చేసే ఆలోచనలో ఉంది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఇన్ఫర్మేషన్ ఫ్యూజన్ సెంటర్ (×ఖీజ-×ూ=), గల్ఫ్ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు.ఇదిలా ఉండగా, హర్మూజ్? జలసంధి మూసివేయడాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా పరిగణించారు. ప్రపంచ ఇంధన సంఫరాకు కీలక మార్గమైన జలసంధి గుండా ప్రయాణించే చమురు ట్యాంకర్లకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికా తక్షణ చర్యలు చేపడుతుందని ఆయన అమెరికా ప్రభుత్వ రంగానికి చెందిన 'యునైటెడ్ స్టేట్స్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డీఎఫ్‌సీ)' ద్వారా గల్ఫ్ ప్రాంతంలో ప్రయాణించే అన్ని నౌకలకు 'పొలిటికల్ రిస్క్ ఇన్సూరెన్స్' అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## దంతాల్లో చిప్ పెట్టి.. ట్రాఫిక్ ట్రాక్ చేసి ఖమేనీ హత్యకు ఏడాదిగా నిఘా వర్గాల పక్కా ప్లాన్

**టెహ్రాన్ :** ఒక దేశ అధ్యక్షుడు ఎక్కడ ఉన్నాడు, అతను ఎక్కడికి వెళుతున్నాడు, ఏం చేస్తున్నాడు, అతని వెంట ఎవరున్నారు? అన్న వివరాలు తెలుసుకోవడం అంత సులభం కాదు. అదీ కూడా యుద్ధ సమయంలో, ప్రాణాలకు ఆపాయం ఉందన్న హెచ్చరికలు ఉన్నప్పుడు మరింత కష్టం. అయితే ఇరాన్ సుప్రీం లీడర్ అయాతొల్లా ఖమేనీని హతమార్చేందుకు ఈ లక్ష్యాన్ని చాలా సులభంగా నిర్వహించి వంద శాతం విజయం సాధించాయి అమెరికా-ఇజ్రాయెల్ నిఘా వర్గాలు సీఐఏ, మొస్సాద్‌లు. వాటిని అంతే కచ్చితంగా అమలు చేశాయి వాటి వైమానిక దళాలు. అయితే ఖమేనీని హతమార్చడం అన్న ఆపరేషన్ వెనుక ఏండ్ల తరబడి నిఘా వర్గాలు చేసిన కృషి ఉంది. ఈ నిఘా నిన్నో మొన్నో ప్రారంభం కాలేదు. సంవత్సరాల నుంచి ఎంతో ఓపికగా కాచుకుని ఎట్టకేలకు 86 ఏండ్ల ఖమేనీపై దాడి చేసి చంపేశారు. ఖమేనీ హత్యకు సంబంధించి ఇప్పటికే పలు సిద్ధాంతాలు ప్రచారంతో ఉన్నాయి.అందులో డెంటల్ చిప్ విధానం ఒకటి. ఇందులో దంత ట్రాకింగ్ పరికరాలు అమర్చడం నుంచి ఖమేనీ సన్నిహితులకు సంబంధించిన పుట్టు మచ్చలు సేకరించినట్టు సమాచారం. ట్రాఫిక్ కెమెరాలు, యాప్‌లు, చానళ్లు హ్యాకింగ్ చేయడం మరో విధానం. ముందుగా దంతాలను ఎలా ట్రాక్ చేసారో పరిశీలిస్తే.. ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ తమ డాక్టర్లు, దంత వైద్యులను ఎప్పటి నుంచో ఇరాన్‌లో మోహరించింది. ముఖ్యంగా మిలిటరీ వారు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో వీరు తమ క్లినిక్‌లను తెరిచే వారు. వారు తమ దగ్గరకు వచ్చే ఇరాన్ మిలిటరీ అధికారులకు దంత చికిత్స సమయంలో ఇంప్లాంట్‌లలో రహస్యంగా చిప్‌లు కూడా పెట్టి అమర్చేవారు. అలాగే పలు చోట్ల వైద్య శిబిరాలు నిర్వహిస్తూ దంతాల్లో రంధ్రాలు, ఖాళీల పూడ్చివేత పేరుతో ట్రాకింగ్ పరికరాలను అమర్చేవారు. అదే విధంగా గ్యాస్ట్రో డాక్టర్ల ద్వారా అధికారులు, ముఖ్య నేతల ఆపరేషన్ల సమయంలో కడుపులో ఇలాంటి పరికరాలే అమర్చే వారు. దీని కారణంగానే ఖమేనీ, అతని కుటుంబం ఆచూకీని వీరు కచ్చితంగా కనుగొన్నారు. అయితే ఈ వాదనను ఎవరూ అధికారికంగా నిర్ధారించ లేదు. అలాగే కోటి మందికి పైగా వినియోగించే ఇరాన్ ప్రార్థన సమయ బడేసాబ్ యాప్‌ను కూడా ఇజ్రాయెల్ నిఘా వర్గాలు హ్యాక్ చేశాయి. అలాగే పలు వెబ్‌సైట్లను,



యాప్‌లను హ్యాక్ చేశాయి.ట్రాఫిక్ కెమెరాల హ్యాకింగ్ ఇరాన్‌లో ఏం జరుగుతున్నదో తెలుసుకునేందుకు ఎన్నో ఏండ్ల క్రితమే ట్రాఫిక్ కెమెరాలను అమెరికా, ఇజ్రాయెల్ నిఘా సంస్థలు హ్యాక్ చేశాయన్న ప్రచారం జరుగుతున్నది. దాని ప్రకారం.. ముఖ్యంగా రాజధాని టెహ్రాన్‌లోని అన్ని ట్రాఫిక్ కెమెరాలు ఈ నిఘా వ్యవస్థల ఆధీనంలోకి వచ్చేశాయి. దీంతో ఖమేనీ ఏ క్షణంలో ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎంతసేపు ఉంటారు లాంటి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకునే వారు. ముఖ్యంగా ఖమేనీ కదలికలు ఎక్కువగా ఉండే పాశ్చర్ వీధిపై వీరు నిరంతరం నిఘా ఉంచేవారు. నిజ కాల సమయంలో ట్రాఫిక్ డాటాను ట్రాకింగ్ చేయడం వల్ల శనివారం ఉదయం ఖమేనీ తన కార్యాలయానికి ఏ సమయంలో వస్తారు, ఆయనతో పాటు ఎవరు ఉంటారు అన్న విషయాన్ని మొస్సాద్, సీఐఏ వర్గాలు ముందే పసిగట్టేశాయని రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది. ఖమేనీ బాడీగార్డులు తమ వ్యక్తిగత వాహనాలు ఎక్కడ పార్క్ చేసున్నారు? వారు ఎక్కడ భోజనం చేస్తున్నారు లాంటి వివరాలు కూడా నిఘా సిబ్బంది లైవ్‌లో తెలుసుకునే వారని తెలిపింది. పాశ్చర్ వీధి సమీపంలో దాదాపు డజన్ మొబైల్ ఫోన్ టవర్లలోని ఒకే ఒక టవర్ భాగాన్ని ఇజ్రాయెల్ ధ్వంసం చేయగలిగిందని, కాల్ చేసినప్పుడు ఫోన్లు బిజీగా అనిపించేలా చేసి ఖమేనీ రక్షణ విభాగాలు హెచ్చరికలు అందుకోకుండా చేసిందని ఒక నివేదిక వెల్లడించింది.

## ఈ రాత్రి నుంచి ప్రజా సందర్శనకు ఖమేనీ భౌతికకాయం.

**ఇజ్రాయెల్, :** అమెరికా దాడుల్లో హత్యకు గురైన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ) మృతదేహాన్ని (బుధవారం) రాత్రి నుంచి ఇరాన్ రాజధాని టెహ్రాన్ లో ప్రజా సందర్శనకు ఉంచనున్నారు. అంత్యక్రియల ప్రక్రియ ప్రారంభానికి సంకేతంగా ఖమేనీ భౌతికకాయాన్ని బయటికి తీస్తున్నారు.ప్రజల సందర్శనార్థం ఖమేనీ భౌతికకాయాన్ని మూడు రోజులపాటు ప్రదర్శనకు పెట్టనున్నట్లు ఇరాన్ అధికార టీవీ




తెలిపింది. ఖమేనీ తరచుగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడమేగాక, ప్రార్థనలు నిర్వహించిన సెంట్రల్ టెహ్రాన్‌లోని ఒక పెద్ద ప్రాంగణంలో ఆయన భౌతికకాయాన్ని ఉంచనున్నట్లు వెల్లడించింది. మూడు రోజుల ప్రజా సందర్శన అనంతరం ఇరాన్ ఖమేనీ అంత్యక్రియలు నిర్వహించనుంది. మరోపక్క ఇజ్రాయెల్‌పైన, పరిసర దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైన ఇరాన్ ప్రతీకార దాడులను తీవ్రతరం చేసింది.

నెతన్యాహు, ట్రంప్ పోస్టర్లకు.. నిప్పంటించిన మెహబూబా ముఫ్తీ

## నెతన్యాహు, ట్రంప్ పోస్టర్లకు.. నిప్పంటించిన మెహబూబా ముఫ్తీ

**శ్రీనగర్:** అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త సైనిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హతం కావడంపై జమ్ముకశ్మీర్‌లో నిరసనలు కొనసాగుతున్నాయి. బుధవారం శ్రీనగర్‌లో జరిగిన నిరసనలో పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ) అధినేత్రి మెహబూబా ముఫ్తీ పాల్గొన్నారు. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పోస్టర్లకు



నిప్పంటించి తగలబెట్టారు. 2019లో మరణించిన అమెరికన్ ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్స్టీన్ ఫొటో కూడా ఆ పోస్టర్‌లో ఉన్నది.కాగా, అమెరికా, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా, ఖమేనీకి మద్దతుగా మెహబూబా ముఫ్తీ నినాదాలు చేశారు. ఆ తర్వాత ఈ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇరాన్‌కు అనుకూలంగా పోస్ట్ చేశారు. 'మీకు న్యాయం జరిగే వరకు శాంతియుతంగా నిలబడే వారితో శాంతియుతంగా, మిమ్మల్ని వ్యతిరేకించే వారి పట్ల వ్యతిరేకంగా నేను ఉంటా' అని అందులో పేర్కొన్నారు.మరోవైపు భారత్, జమ్ముకశ్మీర్ ప్రభుత్వాలు ఖమేనీ హత్యపై మౌనంగా ఉన్నాయని మెహబూబా ముఫ్తీ విమర్శించారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడులు, దారుణాలపై మాట్లాడే వారిని నేరస్తులుగా పరిగణించి కేసులు నమోదు చేస్తున్నారని ఆమె ఆరోపించారు.

## పాక్‌ను సామంత దేశంగా మార్చడానికి అఫ్గాన్, ఇరాన్, భారత్‌లు కుట్ర చేస్తున్నాయి': ఖవాజా ఆసిఫ్


**పాకిస్థాన్ :** పశ్చిమాసియాలో రగులుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ జ్వాలలు ఇప్పుడు పొరుగునే ఉన్న పాకిస్థాన్‌ను కూడా వణికిస్తున్నాయి. ముఖ్యంగా పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ దీనిపై చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇరాన్‌పై జరుగుతున్న దాడుల వెనుక ఇజ్రాయెల్ భారీ వ్యూహం ఉందని, ఆ వ్యూహం అంతిమంగా పాకిస్థాన్ ఉనికినే దెబ్బతీసేలా ఉందని ఆయన ఆరోపించారు. దీన్ని అదునుగా చేసుకుని అఫ్గాన్, ఇరాన్, భారత దేశాలు తమ దేశాన్ని సామంత దేశంగా మార్చడానికి కుట్ర చేస్తున్నాయంటూ చెప్పుకొచ్చారు. పాకిస్థానే లక్ష్యంగా జియోనిస్ట్ కుట్ర..!ఖవాజా ఆసిఫ్ తన సోషల్ మీడియా వేదికగా ఇజ్రాయెల్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ అణు ఒప్పందంపై చర్చలకు సిద్ధంగా ఉన్నప్పటికీ.. అమెరికా, ఇజ్రాయెల్ కావాలనే టెహ్రాన్‌పై యుద్ధాన్ని రుద్దాయని ఆయన పేర్కొన్నారు. "ఈ యుద్ధం కేవలం ఇరాన్ కోసమే కాదు. ఇజ్రాయెల్ తన ప్రభావాన్ని పాకిస్థాన్ సరిహద్దుల వరకు విస్తరించుకోవడానికి ఆడుతున్న నాటకం" అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. 1948లో ఇజ్రాయెల్ ఏర్పడినప్పటి నుంచి



ఇస్లామిక్ ప్రపంచంలో జరుగుతున్న ప్రతి విధ్వంసం వెనుక జియోనిజం (యూదు భావజాలం) హస్తం ఉందని ఆయన ఆరోపించారు.భారత్, అఫ్గాన్‌ల ఉమ్మడి ఎజెండా?ఈ యుద్ధంలో ఇజ్రాయెల్ గెలిస్తే.. అది పాకిస్థాన్‌కు పెను ప్రమాదమని ఆసిఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ అండతో భారత్, అఫ్గాని స్థాన్‌లు ఏకమై పాకిస్థాన్‌ను అన్ని వైపుల నుంచి చుట్టుముట్టే అవకాశం ఉందని ఆయన జోస్యం చెప్పారు. "భారత్, అఫ్గాన్, ఇరాన్‌ల ఉమ్మడి ఎజెండా ఇప్పుడు పాకిస్థాన్‌పై శత్రుత్వమే. మమ్మల్ని శత్రువులతో చుట్టేసి, పాకిస్థాన్‌ను ఒక సామంత దేశంగా మార్చాలని చూస్తున్నారు" అని ఆయన మండిపడ్డా రు.25 కోట్ల మందికి పిలుపు..పాకిస్థాన్ ఒక అణుశక్తి గల దేశమని, తమ సైన్యం ధైర్యసాహసాలను ప్రపంచం మొత్తం గుర్తిస్తుందని ఆయన గుర్తు చేశారు. రాజకీయ, మతపరమైన విభేదాలను పక్కనపెట్టి.. తమ నిత్య శత్రువులు పన్నుతున్న ఈ కుట్రను పాకిస్థాన్‌లోని 25 కోట్ల మంది ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దశాబ్దాలుగా జియోనిస్టులే శాసిస్తున్నారని.. ఇప్పుడు వారి చూపు పాక్ సరిహద్దులపై పడిందని ఆయన హెచ్చరించారు.

## కేంద్ర మాజీ మంత్రి కేపీ ఉన్నికృష్ణన్ కన్నుమూత!

**న్యూ ఢిల్లీ :**భారత రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కేపీ ఉన్నికృష్ణన్ (89) మంగళవారం కన్ను మూశారు. గత కొంతకాలంగా వయోభారంతో కూడిన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, కేరళలోని కోజికోడ్‌లో ఉన్న తన నివాసంలో తుది శ్వాస విడిచారు. 1980వ దశకంలో జాతీ య రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన ఉన్నికృష్ణన్ మరణవార్త తెలియగానే రాజకీయ వర్గాల్లో విషాద ఛాయలు అలముకు న్నాయి.ఆరు సార్లు ఎంపీగా రికార్డు.. వీపీ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగాకేపీ ఉన్నికృష్ణన్ రాజకీయ ప్రస్థానం ఎంతో స్ఫూర్తి_దాయకమైనది. కేరళలోని వడకర నియోజకవర్గం నుండి ఆయన వరుసగా ఆరు సార్లు లోక్‌సభకు ఎన్నికై రికార్డు సృష్టించారు. 19 71 నుండి 1996 వరకు ఆయన పార్లమెంటులో తన గళాన్ని బలంగా వినిపించారు.కేంద్ర మంత్రిగా: 1989-90 కాలంలో మాజీ ప్రధాని వీపీ సింగ్ మంత్రివర్గంలో ఆయన ఉపరితల రవాణా



మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.ఠీల ప్రస్థానం: తొలినాళ్లలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ, తర్వాత కాలంలో కాంగ్రెస్ (ఎస్) మరియు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ () లో కీలక నేతగా ఎది గారు.పార్లమెంటేరియన్‌గా ప్రత్యేక గుర్తింపుఉన్నికృష్ణన్ కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, అద్భుతమైన వక్తగా మరి యు పార్లమెంటరీ నిబంధనలపై పట్టున్న మేధావిగా గుర్తింపు పొ ందారు. సంక్లిష్టమైన అంశాలపై ఆయన చేసే ప్రసంగాలు అందరినీ ఆకట్టుకునేవి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం తపించేవారు. కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో రవాణా మరియు టెలికాం రంగాల్లో పలు సంస్కరణలకు ఆయన నాంది పలికారు.రాజకీయ నేతల సంతాపంఉన్నికృష్ణన్ మరణం పట్ల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఇతర జాతీయ స్థాయి నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఒక శకం ముగిసిందని, ఆయన మరణం రాష్ట్రానికే కాకుండా దేశానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు. బుధవారం ఆయన స్వగ్రామంలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# మీ పాదాలు అందంగా కనిపించాలా - ఇలా చేయాలంటున్న నిపుణులు

అందంగా కనిపించాలని అమ్మాయిలు ఆరాటపడుతుంటారు. అందుకోసం ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే, అందం అంటే కేవలం మొహం? మాత్రమే కాదు, ఫేస్?తోపాటు చేతులు, కాళ్లు కూడా ఆరోగ్యంగా, ఆహ్లాదంగా కనిపిస్తేనే అందానికి పరిపూర్ణత లభిస్తుంది. ఇలాంటి కంప్లీట్ బ్యూటీ కావాలంటే ముఖం విషయంలో ఎంత శ్రద్ధ వహిస్తారో, పాదాల్నీ అంతే సున్నితంగా, అందంగా తీర్చిదిద్దుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం కొన్ని సింపుల్ టిప్స్ సూచిస్తున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!తేమనందించండి : కొంతమంది అమ్మాయిలు ఫేస్ విషయంలో తీసుకున్న శ్రద్ధ పాదాల విషయంలో తీసుకోరు. తద్వారా, అవి పొడిబారిపోయి పగులుతుంటాయి. దీనివల్ల మగువలు అసౌకర్యంగా ఫీలవుతుంటారు. అందుకే, ముఖానికి చర్మానికి ఎలాగైతే రోజూ మాయిశ్చరైజర్ రాసుకుంటామో, అలాగే, పాదాలకూ నాణ్యమైన మాయిశ్చరైజర్ అప్లై చేసుకోవాల ంటున్నారు నిపుణులు. దీంతో వాటికి తేమ అంది మృదువుగా మారతాయని చెబుతున్నారు. కొబ్బరినూనె, అవకాడో నూనె, తేనె లాంటి సహజసిద్ధమైన పదార్థాలతో మసాజ్ చేసుకున్నా మంచి ఫలితం ఉంటుందని పేర్కొంటున్నారు. తేనె చర్మానికి తేమను అందిస్తుందని, వాపును తగ్గిస్తుందని పేర్కొంది.ప్రసవానంతరం జుట్టు రాలిపోతోందా? - ఇవి కూడా కారణం కావచ్చుట!ఇంట్లోనే ఇలా : చాలామంది అమ్మాయిలు.. తమ పాదాలను మెరిపించుకోవడానికి ఫుట్ మసాజ్, పెడిక్యూర్ వంటివి చేయించుకోవడం మామూలే! అయితే, ఇంట్లోనే సహజసిద్ధంగా లభించే పదార్థాలతో పాదాలను మరింత ఆకర్షణీయంగా కనిపించేలా చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం ఒక టబ్బులో గోరువెచ్చని నీళ్లు తీసుకొని అందులో కొన్ని మార్బుల్స్ (గోళీలు), అరకప్పు ఎప్సం సాల్ట్, రెండు విటమిన్ ఇ క్యాప్సూల్స్, కొన్ని చుక్కల ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ వేసుకోవాలని సూచిస్తున్నారు. ఇందులో పాదాలను ఉంచి కాసేపు విశ్రాంతి తీసుకోవాలంటున్నారు. ఆ తర్వాత పాదాలను ముందు నుంచి వెనక్కి, వెనక నుంచి ముందుకు కదిలించాలని పేర్కొంటున్నారు. ఫలితంగా, నీటిలో ఉన్న మార్బుల్స్ వల్ల పాదాలకు చక్కటి వ్యాయామం అందుతుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో తడిగా ఉన్న పాదాలను ఆరనిచ్చి, ఆపై మాయిశ్చరైజర్ రాసుకుంటే సరిపోతుందని అంటున్నారు. ఇలా చేయడం వల్ల అలసిన పాదాలకు చక్కటి ఉపశమనం లభిస్తుందని వివరిస్తున్నారు.శుభ్రం చేయాల్సిందే : చాలామంది ఆఫీసుకు టైం అవుతుందని ఆదరాబాదరాగా స్నానం



ముగించేస్తుంటారు. దీంతో పాదాలను సరిగ్గా శుభ్రం చేసుకోరు. ఫలితంగా, వాటిపై పడిన దుమ్ము, ధూళి అనేవి పాదాల అందాన్ని దెబ్బతీస్తాయంటున్నారు నిపుణులు. అలాగే, పాదాలను పొడిగా, నిర్జీవంగా మారుస్తాయని చెబుతున్నారు. కాబట్టి, రోజూ స్నానం చేసేటప్పుడు, బయటికి వెళ్లొచ్చిన తర్వాత పాదాలు, మడమలను బ్రష్ లేదా ప్యూమిస్ స్టోన్?తో మృదువుగా రుద్దుకోవాలని సూచిస్తున్నారు. ఫలితంగా, పాదాలు శుభ్రపడడంతోపాటు వాటిపై ఉన్న మృతకణాలు సైతం తొలగిపోతాయని పేర్కొంటున్నారు. ఆ తర్వాత పొడిగా తుడుచుకొని మాయిశ్చరైజర్ రాసుకుంటే సరిపోతుందట.ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఇంట్లో కాలుష్యం తగ్గించే మొక్కలు ఇవే - మరి ఈ మొక్కల లాభాలు ఏంటో తెలుసా!

వాయు కాలుష్యం, ధ్వని కాలుష్యం, నీటి కాలుష్యం. వీటి గురించి మనం తరచూ మాట్లాడుకుంటూనే ఉంటాం. మరి ఎప్పుడైనా ఇంట్లోని కాలుష్యం గురించి ఆలోచించారా? వంట నూనెల నుంచి ఫ్లోర్ క్లీనర్ల వరకు ఎన్నో రసాయనాలు గృహంలోని గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయని మీకు తెలుసా? మనకు తెలియకుండానే ఇవి మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇలాంటి కాలుష్యానికి ఇప్పుడు విరుగుడు వచ్చేసింది. కొన్ని రకాల మొక్కలు పెంచడం ద్వారా ఇంట్లో వెలువడే కాలుష్యాన్నిఅరికట్టి గాలి నాణ్యతను పెంచుకోవచ్చు. తక్కువ ఖర్చుతోనే సులభంగా వీటి పెంపకం చేపట్టవచ్చు. ఎయిర్ ప్యూరిఫైయర్‌ల కంటే కూడా ఈ మొక్కలు అద్భుతంగా పని చేస్తాయి. మరి ఏమిటా మొక్కలు. దీని ద్వారా ఏయే లాభాలు కల్గనున్నాయి. వీటిపై నిపుణులు ఏమంటున్నారు.

ఇంట్లో మొక్కలు పెట్టుకుంటే ఎన్నో లాభాలు : పట్టణీకరణతో ఇరుకు గదులున్న ఇళ్లు పెరుగుతున్నాయి. అపార్ట్ మెంట్లలో ఉండే ఫ్లాట్లలో అయితే సరైన వెంటిలేషన్ సౌకర్యం కూడా ఉండట్లేదు. చివరకు మనం వాడే డిటర్జెంట్లు, ఫ్లోర్ క్లీనింగ్‌లలో ఉండే రసాయనాలూ బయటకు వెళ్లడం లేదు. దీంతో ఇళ్లలో మనకు తెలియకుండానే కాలుష్యం కోరలు చాస్తోంది. గాలి నాణ్యత పడిపోతోంది. అయితే ఇంట్లో కొన్ని రకాల మొక్కలు పెంచుకుంటే స్వచ్ఛత చాలా వరకు మెరుగవుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఒకటి డ్రాకేనా. గాలి శుద్ధి చేయడంలో ఈ మొక్క అత్యంత ప్రాచుర్యం పొందింది. గాలి శుద్ధిలో డ్రాకెనా ముందు వరుసలో ఉంటుంది. ఈ మొక్కను సాంగ్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు. వివిధ రంగులు, ఆకర్షణీయమైన ఆకారాల్లో లభిస్తుంది. వేర్లు, విత్తనాలతోనే కాకుండా కాండాన్ని కత్తిరించి నాటినా 15 రోజుల్లో పెరుగుతుంది. దీనికి ఎక్కువ నీరు అవసరం ఉంటుంది. ఈ మొక్కలు ఎలాంటి సూర్యరశ్మి పరిస్థితుల్లోనైనా పెరుగుతాయి.

సుమారు 15 రంగుల్లో ఈ మొక్క : గాలి శుద్ధిలో కీలక పాత్ర పోషించే మరో మొక్క ఆంగ్లోనెమా. దీని ఆకులు వినూత్నంగా, ఆకర్షణీయంగా ఉంటాయి. సుమారు 15 రంగుల్లో ఈ మొక్కలు అందుబాటులో ఉన్నాయి. ఆకు అడుగు కంటే ఎక్కువగా పెరుగుతుంది. వీటికి పూలు పూస్తాయి. ఈ మొక్కకు విషపూరితమైన వాయువులను పీల్చుకునే స్వభావం ఉంది. దీనికి ప్రత్యేకంగా కాండం ఉండదు. దోమలను కూడా నివారిస్తుంది. సూర్యరశ్మి నేరుగా తగలకుండా వెలుగు సోకే చోట ఈ మొక్కని ఉంచాలి. ఈ మొక్కకు పూర్తిగా సేంద్రియ ఎరువునే వాడాలి. గాలి ఎక్కువగా వీచే ప్రదేశాల్లో వీటిని పెట్టకూడదు.

"మనం తప్పకుండా క్లీన్ చేసుకుంటూనే ఉండాలి. ప్రతి రోజూ కూడా సొంతగా క్లీన్ చేసుకోవడం, వాక్యూమ్? క్లీనర్?ని వాడుకోవడం అనేది అలవాటు చేసుకోవాలి. మనం చేస్తున్న దానికి చెదోడు వాదోడుగా కొన్ని మొక్కలు కూడా ఉపయోగపడుతాయి. మనీ ప్లాంట్స్ ఇళ్లలో పెట్టుకుంటే కూడా కొంత కాలుష్యాన్ని ఆబ్జర్ చేస్తాయి. అలాగే స్నేక్ ప్లాంట్స్, రబ్బర్? ప్లాంట్స్ నేచురల్‌గా ఉండేటువంటి మొక్కలు మన చుట్టూ పెట్టుకోవాలి. వీటిని ఎక్కువగా బెడ్రూమ్‌లో, లివింగ్ రూమ్స్ గానీ పెట్టుకుని నీళ్లు పోసుకోవడం, మధ్య మధ్యలో ఎండలో పెట్టుకుంటే చాలు. ఇలా పెట్టుకోవడం అందరూ అలవాటు చేసుకుంటే ఆరోగ్యం చాలా మెరుగుపడుతుంది." - డాక్టర్? దీక్ష, వైద్య నిపుణులు

ఈ మొక్కకు కొద్ది వెలుతునే చాలట! : పెపరోమియా అనే మొక్కను రేడియేటర్ మినీ రబ్బర్ ప్లాంట్ అని కూడా పిలుస్తారు. చుట్టుపక్కల పరిసరాల్లోని అధిక ఉష్ణోగ్రతను గ్రహించే శక్తి దీనికి ఉంది. ఈ మొక్కల్ని బెడ్ రూమ్, లివింగ్ రూమ్, వాష్ రూమ్, బాల్కనీల్లో పెట్టుకోవచ్చు. గాలిలో ఉండే నీటి బిందువులను గ్రహించడం వల్ల దీనికి తక్కువ నీరు అవసరమవుతుంది. ఈ మొక్కకు కొద్ది వెలుతురే సరిపోతుంది. వీటి ఆకులు ఎక్కువ మందంగా ఉండడం వల్ల గాలిని బాగా శుద్ధి చేస్తాయి. ఆంథూరియం అనే మొక్కకు ఫ్లెమింగో ఫ్లవర్, టేల్ లీఫ్ ఫ్లవర్ వంటి పేర్లున్నాయి. ఈ జాతి మొక్కల్లో సుమారు 800 రకాలు ఉన్నాయి. దీని ఆకులు, పూలు ఆకర్షణీయంగా ఉంటాయి. చిన్నగా, పొడవుగా ఉండే పువ్వు చుట్టూ రంగుల ఆకులు ఉండి, కీటకాలను ఆకర్షిస్తాయి. ఇది గాలిని శుద్ధి చేయడంతో పాటు అందంగానూ కనిపిస్తుంది. తక్కువ సూర్యరశ్మిలో ఈ మొక్క బాగా పెరుగుతుంది. చలికాలంలో మాత్రం పూర్తిగా నిద్రావస్థలోకి వెళ్తుంది. ఆ సమయంలో జాగ్రత్తగా కాపాడుకుంటే వేసవి కాలంలో తిరిగి పెరుగుతుంది."ఇండోర్ ప్లాంట్స్ ఉండే మనకు అవి కార్బన్‌డయాక్సైడ్ తీసుకుని ఆక్సిజన్‌ని విడుదల చేస్తాయి. మనసుకు ప్రశాంతత ఉంటుంది. పొల్యూషన్? ఫ్రీ వాతావరణం ఇంట్లో ఉంటుంది. పిల్లలు ఉండే వారికి మీరే ప్రోత్సాహం చేయండి. వాళ్లకి పొల్యూషన్? ఫ్రీ



ఎలా తగ్గించుకోవాలో వివరించండి." - డాక్టర్ అభినయ, చెవి, ముక్కు, గొంతు వైద్యురాలుమదర్ ఇన్ లా టంగ్‌గా ఈ మొక్క : బ్లాక్ జీజీ మొక్క పెరుగుతున్నప్పుడు ఆకుపచ్చ ఆకులతో ఉంటుంది. క్రమంగా నల్లగా మారడం దీని ప్రత్యేకత. ఆకులు ఒకటి నుంచి మూడు అంగుళాల వరకు పెరుగుతాయి. ఆకులు నీటిని నిల్వ చేసుకుంటాయి. గాలిని బాగా శుద్ధి చేస్తుందీ మొక్క. తక్కువ వెలుతురులో కూడా బాగా పెరుగుతుంది. స్నేక్ ప్లాంట్ అనే మొక్కను మదర్ ఇన్ లా టంగ్ అని పిలుస్తారు. పొడవైన, పదునైన ఆకులు పామును పోలి ఉండటం వల్ల దీనికి స్నేక్ ప్లాంట్ అని పేరు వచ్చింది. ఇవి రాత్రి సమయాల్లో ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. వీటిని పడక గదుల్లో పెట్టుకోవచ్చు. ఎక్కువ కెమికల్స్ ఉండే కర్మాగారాల్లో వీటిని విరివిగా పెంచాలని నిపుణులు సూచిస్తుంటారు. తక్కువ వెలుతురున్నా ఈ మొక్క తట్టుకుంటుంది. ఎక్కువ నారు పోస్తే మాత్రం వేర్లు బలహీనమై చనిపోయే అవకాశం ఉంటుంది.ఈ మొక్కలను సులువుగా ఇంట్లోనే : మనీప్లాంట్‌గా పిలిచే పోథోస్, సాన్సవేరియా, పీస్లిల్లీ, అలోవీరా, బోస్టన్ ఫెర్న్, పిండెంద్రాన్ వంటి రకాల్ని సులువుగా ఇళ్లల్లో పెంచుకోవచ్చు. ఇవన్నీ ఇళ్లలోని కాలుష్యాన్ని కట్టడి చేసి స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి. దీంతో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ప్రధానంగా చిన్నారులు, వృద్ధులు ఇళ్లల్లో ఉండే కాలుష్యం కారణంగా ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అటువంటి వారికి ఈ మొక్కల పెంపకం ఉపశమనం కలిగిస్తుంది.ఎన్నో లాభాలు : మొక్కల్ని పెంచాలంటే ఎండ అవసరం అనుకుంటాం. కానీ ఇంట్లోనే తగిన వెలుతురుతో అందంగా ఎదిగే మొక్కలెన్నో ఉన్నాయి. ఇలా ఇండోర్ లో వాటిని పెంచితే ఎన్నో లాభాలు ఉన్నాయి. మొక్కలున్న పరిసరాల్లో ప్రాణ వాయువు ఉంటుంది. కళ్లకు ఇంపుగా, మనసుకి ఆహ్లాదం కలుగుతుంది. పనిచేసే చోట పెంచితే ఒత్తిడి అదుపులో ఉంటుంది. ఏకాగ్రత పెరుగుతుంది. వీటిని పరోక్షంగా వెలుతురు వచ్చే చోటకానీ, లైట్ కింద కానీ పెడితే చాలు చక్కగా ఎదుగుతాయి. ఏసీల వల్ల కిటికీలు మూసి ఉంచుతాం.30 శాతం తగ్గినట్లుగా అధ్యయనాలూ : ఫలితంగా ఉపిరి అందకపోవడం, ఆస్తమా, దగ్గు, అలర్జీల వంటి సమస్యలు తలెత్తుతాయి. అంతేకాదు మనం ఇంట్లో వాడే క్లీనింగ్ సొల్యూషన్స్ ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటి వాటి నుంచి విడుదలయ్యే రసాయనాలను కొన్ని రకాల మొక్కలు గ్రహిస్తాయి. గాలిలోని దుమ్మని తగ్గిస్తాయి. వీటిని ఇంటిలో అమర్చుకోవడం వల్ల గాలిలోని దుమ్ము 30 శాతం తగ్గినట్లుగా అనేక అధ్యయనాలూ చెబుతున్నాయి. శబ్ద కాలుష్యం ఎక్కువగా ఉన్నచోట మొక్కల్ని పెంచితే... ఇబ్బంది కచ్చితంగా కొంతైనా తగ్గుతుందని నిపుణులు సలహా ఇస్తున్నారు. అనేక రకాల ఇండోర్ మొక్కల్ని సులువుగా ఇంటిలోనే పెంచుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని హితవు పలుకుతున్నారు.పెరుగుతున్న ఇండోర్ ప్లాంట్స్ ఉపయోగం : ఇండోర్ ప్లాంట్స్ వల్ల ఆరోగ్యం పెరగడంతో పాటు ఇల్లు ఎంతో అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తుందని వీటిని పెంచుకుంటున్న వారు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఇండోర్, అవుట్ డోర్ మొక్కల అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయంటున్నారు. దీంతో ఈ రంగం మీద ఆధారపడి ఉపాధి పొందుతున్న వారికి సంఖ్య పెరుగుతోంది. వేడుకల సందర్భంగా, పెద్దలను మర్యాద పూర్వకంగా కలిసే సమయంలోనూ బొకేలకు బదులు ఈ మొక్కలను అందించాలని కోరుతున్నారు. దీని వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయంటున్నారు. గతంతో పోలిస్తే ఇండోర్ ఆవుట్‌డోర్ మొక్కల పెంపకానికి ప్రజలు ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ పెంపకానికి అందమైన కుండీలను ఎంపిక చేసుకుంటున్నారు.

# సీటు బెల్ట్ పెట్టుకోకుండా ఈ హైవేపై వెళితే తెలిసిపోతుంది - తెలుగురాష్ట్రాల్లో మొదటి గ్రీన్? ఫీల్డ్ హైవేలో ఎన్నో ప్రత్యేకతలు



దేశాభివృద్ధిలో రవాణా వ్యవస్థది కీలక పాత్ర. అందుకే, కేంద్ర ప్రభుత్వం రహదారి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగానే 2 తెలుగు రాష్ట్రాలను కలిపే ఖమ్మం- దేవరపల్లి మధ్య 4 వరుసల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం చేపట్టింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సుమారు 4,451 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఈ రహదారి నిర్మాణం పనులు దాదాపు పూర్తయ్యాయి. ఏప్రిల్ నాటికి అందుబాటులోకి తీసుకొచ్చేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ రహదారి అందుబాటులోకి వస్తే హైదరాబాద్-విశాఖ ప్రయాణ సమయంతో పాటు దూరం కూడా తగ్గే అవకాశం ఉంది. మరి ఈ నేపథ్యంలో ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి ప్రత్యేకతలేంటి? నిర్మాణ ప్రక్రియ, రహదారి భద్రతకు తీసుకుంటున్న చర్యలు, వినియోగిస్తున్న సాంకేతికత ఎంతో ప్రత్యేకంగా ఉన్నాయి.మొదటి గ్రీన్‌ఫీల్డ్ హైవే : తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ రహదారి ఒక్కటి కూడా లేదు. ఖమ్మం-దేవరపల్లి హైవేనే మొదటిది. మొత్తం 163 కిలోమీటర్లు ఉన్న ఈ హైవే తెలంగాణలో 106.240 కి.మీ, ఏపీలో 56.890 కి.మీ ఉంది. ఖమ్మం నుంచి ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల మీదుగా దేవరపల్లి వరకు నిర్మించారు. దీనికి చీ=-365దీ+ నంబరును కేటాయించారు. ఇది అందుబాటులోకి వస్తే హైదరాబాద్, విశాఖ మధ్య సుమారు 56 కి.మీ దూరం తగ్గనుంది. ఈ రహదారి నిర్మాణంలో కీలకమైనది బోస్ట్రింగ్ గిడ్డర్ వంతెన. దీనిని నేరుగా రైల్వే ట్రాక్‌పైన నిర్మించకుండా మొదట వేరే చోట సిద్ధం చేసి ఇక్కడ ఏర్పాటు చేస్తామని ఈ ప్రాజెక్ట్ బ్రిడ్జ్? ఇంజినీర్ రాధాకృష్ణ తెలిపారు.? ఆ వంతెన నిర్మాణం కోసం రైల్వే అధికారుల నుంచి అనుమతి ఉండాలని తెలిపారు. ఈ బోస్ట్రింగ్? దాదాపు 350 టన్నులు ఉంటుందన్నారు."మాములుగా రైల్వే ట్రాక్‌పైన బ్రిడ్జ్ వర్క్ చేయాలంటే కచ్చితంగా రైలును, కరెంట్‌ను కూడా ఆపాలి. కానీ మనం రెండింటినీ ఆపలేం. అందుకే ఈ బ్రిడ్జ్?లను రైల్వే ట్రాక్ పక్కన నిర్మిస్తాం. ఆ తర్వాత దీనిని లిఫ్ట్ చేసి మళ్లీ ట్రాక్?పైన పెడతాం. దీన్ని కట్టడం అయిపోయాక రైల్వే ట్రాక్? వాళ్లు అనుమతి ఇస్తారు. అప్పుడు మనం ఈ వంతెనను ట్రాక్‌పైకి షిఫ్ట్ చేస్తాం" - రాధాకృష్ణ, బ్రిడ్జ్ ఇంజినీర్సీటు బెల్ట్ పెట్టుకోకున్నా తెలిసిపోతుంది : ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల ఆధారంగా మాత్రమే హైవేపై ప్రయాణించిన దూరానికే టోల్‌ట్యాక్స్ వసూలు చేయనున్నారు. 5 ప్రాంతాల్లో అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ (ూుమీా)ను ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా ఎక్కడైనా ప్రమాదం జరిగినా, వాహనదారులు మితిమీరిన వేగంతో నడిపినా, సీటు బెల్టు పెట్టుకోకున్నా, రాంగ్ రూట్‌లో వచ్చినా సమాచారం అందుతుంది. వెంటనే అధికారులు అప్రమత్తమై చర్యలు తీసుకుంటారు. నిబంధనలను అతిక్రమించిన వారికి చలాన్లు పంపిస్తారు. ఐతే, సాధారణ జాతీయ రహదారుల్లా కాకుండా కొత్త రహదారిపై కేవలం 9 చోట్ల మాత్రమే అంటే సుమారు 18 కిలోమీటర్లకు ఒక ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఉన్నాయి. ప్రమాదాలు, అత్యవసర సందర్భాల్లో బాధితులను తరలించడానికి ప్రతి 5 కిలో మీటర్లకు ఒక ఎమర్జెన్సీ మీడియన్ ఓపెనింగ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రాజెక్టు డైరెక్టర్ దివ్య పేర్కొన్నారు."ఇది తెలంగాణలోనే మొదటి గ్రీన్ ఫీల్డ్ హైవే. ఈ రోడ్డుకు ఎవరూ మధ్యలో నుంచి రాకుండా బారికేడ్లను ఏర్పాటు చేశాం. ఇది ఓఆర్ఆర్‌మాదిరిగానే ఎంట్రీ, ఎక్సిట్ పోల్స్‌ఉంటాయి. ప్రమాదాలు జరిగినప్పుడు ఎమర్జెన్సీ సమయంలో బాధితులను తరలించడానికి ప్రతి 5 కిలో మీటర్లకు ఒక ఎమర్జెన్సీ మీడియన్ ఓపెనింగ్‌ను కొత్తగా ఏర్పాటు చేశాం. కేటాయించారు. ఇది అందుబాటులోకి వస్తే హైదరాబాద్, విశాఖ మధ్య మెడికల్ ఎమర్జెన్సీ కోసం 1033 కి కాల్ చేయటం వల్ల అంబులెన్స్, రెస్పాన్స్ వెహికిల్ వస్తుంది" - దివ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ప్రయాణికులు సేద తీరడానికి సౌకర్యాలు : ప్రతి 2 కిలోమీర్లకు ఒక 360 డిగ్రీల కోణంలో పనిచేసే సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. అలాగే, సోలార్ ఆధారిత లైట్లు ఏర్పాటు చేశారు. ప్రతి 50 కిలోమీటర్లకు రోడ్డుకు ఇరు వైపులా ఐదేసి ఎకరాల్లో ప్రయాణికులు సేద తీరడానికి సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇందులో హోటళ్లు, పెట్రోల్ బంకులు, వాష్‌రూమ్స్ ఉంటాయి. రహదారిపై చేసిన స్కాన్ చేయడం ద్వారా మనం ఏ ప్రాంతంలో ఉన్నాం, దగ్గరలోని పోలీసు స్టేషన్, పెట్రోల్‌బంకులు తదితర సమాచారం తెలుస్తుందని చీనాూ× రీజనల్ ఆఫీసర్ శివశంకర్ తెలిపారు.

# వేసవి కంటే ముందే భగ్గుమన్న భాగ్యనగరం - రెండు నెలల్లో 100కు పైగా అగ్నిప్రమాదాలు

భవనాల్లో చెలరేగుతున్న మంటలు! ఎగిసి పడుతున్న అగ్నికీలలు! ప్రాణాలు కోల్పోతున్న చిన్నారులు, మహిళలు! భయాందోళనకు గురవుతున్న జనాలు! వరుస అగ్ని ప్రమాదాలతో ప్రస్తుతం హైదరాబాద్‌లో నెలకొన్న పరిస్థితి. నగరంలో ఫైర్ యాక్సిడెంట్లు తరచూ సంభవించడం ఇప్పుడు సాధారణ విషయంగా మారింది. ఈ ప్రమాదాలతో ప్రజల ప్రాణాలు కోల్పోవడమే కాదు, కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవిస్తోంది. ఇందుకు చాలా ఉదాహరణలే ఉన్నాయి. వీటిని నివారించడానికి ప్రభుత్వాలు, అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం శూన్యం.బూడిద అవుతున్న సంతోషాలు : హైదరాబాద్ నగరంలో నిత్యం ఏదో ఒక చోట అగ్ని రాజుకోవడం సాధారణ విషయంగా మారింది. భారీ అగ్ని ప్రమాదాలు జరిగితే పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళనకర అంశంగా మారింది. సాధారణంగా ఏడాది పొడవునా అగ్నిప్రమాదాలు జరుగుతుంటాయి. ఐతే వస్తున్నది ఎండాకాలం. మిగతా సమయాలతో పోలిస్తే వేసవిలో ప్రమాదాలు మరింత ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం ఫిబ్రవరి నెల నడుస్తోంది. ఎండలు ఇప్పుడిప్పుడే ప్రారంభం అవుతున్నాయి. కానీ, హైదరాబాద్‌లో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు బట్టి చూస్తే రాబోయే వేసవిలో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అనే ఆందోళన వ్యక్తం అవుతోంది.రెండు నెలల్లో వరుస ప్రమాదాలు : 2026 ప్రారంభంలో అంటే రెండు నెలలు గడవకముందే వరస అగ్నిప్రమాదాలు నగర వాసుల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు, రాజకీయ నాయకులు స్పందించడం, విచారణ జరిపి బాధ్యులను శిక్షిస్తామని చెప్పడం షరామామూలే అయిపోయింది. ఈ మధ్య కాలంలో జరిగిన అగ్ని ప్రమాదాలను పరిశీలిస్తే జనవరి 24న అబిడ్స్‌లోని బచ్చాస్ ఫర్నిచర్ దుకాణంలోని సెల్లార్‌లో మంటలు చెలరేగాయి. అక్కడ చిక్కుకున్న ఇద్దరు పిల్లలను కాపాడేందుకు ముగ్గురు వ్యక్తులు వెళ్లారు. మంటలు అధికం కావడంతో బయటికి రాలేక ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి చెందారు. 2023 నవంబర్‌లో నాంపల్లి బజార్‌ఘాట్‌లోని ఓ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 9 మంది మృతి చెందగా, 16 మంది గాయపడ్డారు. సెల్లార్‌లో భవన యజమాని అక్రమంగా రసాయనాలు నిల్వ చేయడమే ప్రమాదానికి కారణవేసవి కంటే ముందే మంటలు : వేసవి రాకముందే హైదరాబాద్‌లో ప్రమాదాలు ప్రారంభం అయ్యాయి. ఫిబ్రవరి 5న చిక్కడపల్లి గాంధీనగర్‌లోని సుధామ మహిళల పీజీ వసతి గృహంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో 15 మంది యువతులు, మహిళలు అందులోనే ఉన్నారు. మంటలు చూసి వెంటనే బయటికి పరిగెత్తారు. లోపల చిక్కుకున్న ఇద్దరిని అగ్నిమాపక సిబ్బంది నిచ్చెన ద్వారా కాపాడారు. దీంతో ప్రాణాపాయం తప్పింది. అలాగే, 8వ తేదీన మలక్‌పేట్‌లోని అక్బర్‌బాగ్ కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుకున్న భవనంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఫైర్ సిబ్బంది లోపలున్న తల్లి, కుమారుడితో పాటు 2 కుక్కలను కాపాడారు.

"అగ్ని ప్రమాదం జరిగినప్పుడు దుకాణాల కింద సెల్లార్ ఉన్న వారు అక్కడ సిలిండర్? వంటి మండే వస్తువులు పెట్టడం వలన అది ఎన్నో ప్రమాదాలకు దారి తీస్తుంది. అలాగే అపార్టమెంట్స్?లో ఉండే కొందరు మెట్ల మార్గాన్ని వివిధ వస్తువులతో మూసి వేస్తారు. అలాంటి సమయంలో భవనంలో మంటలు వ్యాపిస్తే, లిఫ్ట్?లు పనిచేయవు. అప్పుడు మెట్ల మార్గం ఒకటే ఉంటుంది. అలాంటి చోట జరిగే ప్రమాదాల్లో మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. అది గమనించి, మేం జీహెచ్‌ఎంసీ, ఎలక్ట్రిసిటీ వారితో కలిసి నిబంధనలు పాటించని దుకాణాలను సీజ్?



చేశాం. తర్వాత వ్యాపార సంఘాల వారు అందరూ వచ్చి రిక్వెస్ట్? చేయడంతో వాళ్లకి ఒక నెల పాటు సమయం ఇచ్చి ప్రతి రోజు వాటితో డ్రిల్ చేపిస్తున్నాం.?" - రంగనాథ్, హైడ్రా కమిషనర్కార్? షోరూంలో చెలరేగిన మంటలు : రాజేంద్రనగర్ అత్తాపూర్‌లోని ఓ కార్ షోరూంలో 9 తేదీన అర్ధరాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు భయాందోళనలకు గురై బయటకు పరుగులు తీశారు. దాదాపు 90 మందిని అగ్నిమాపక సిబ్బంది అక్కడ నుంచి ఖాళీ చేయించారు. ప్రమాదం సమయంలో షోరూంలో సుమారు 50 కార్లు ఉండగా వాటిలో 3 అగ్నికి ఆహుతయ్యాయి. మరికొన్ని పాక్షికంగా కాలిపోయాయి. రెండు రోజుల క్రితం మియాపూర్ నారాయణ పాఠశాల భవనంలో కూడా షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. బిల్డింగ్‌లో దట్టమైన పొగలు అలుముకున్నాయి. దీంతో అప్రమత్తమైన స్కూల్ యాజమాన్యం విద్యార్థులను బయటికి తరలించటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.అగ్నిలో మూడు తరాలు ఆహుతి : నగర చరిత్రలోనే పెను విషాద ఘటనగా పేర్కొనే అగ్నిప్రమాదం 2025 మే నెలలో జరిగింది. చార్మినార్‌కు సమీపంలోని ఓ ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది దుర్మరణం చెందారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్టు అగ్నిమాపక శాఖ అధికారులు గుర్తించారు. బాధాకరమైన విషయం ఏంటంటే మృతుల్లో 3 తరాలు ఉండడం. 2022లో సికింద్రాబాద్‌లోని రూబీ హోటల్ భవనం సెల్లార్‌లో ఇ-బైక్ బ్యాటరీలు నిల్వ ఉంచడంతో షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగి 8 మంది మృత్యువాత పడ్డారు. 2023లో సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించి ఆరుగురు ప్రాణాలు వదిలారు. ఇలా చెప్పుకుంటూ పోతే నగరంలో జరిగిన అగ్నిప్రమాదాలు లెక్కకు మిక్కిలి ఉన్నాయి."అందరు బట్టలు, ఫర్నీచర్? దుకాణాల్లోని సెల్లార్లను తమ గోడౌన్?లా వాడుకుంటున్నారు. అక్కడ దుస్తులు లేదా ఫర్నీచర్?కు అవసరమయ్యే చెక్కలు స్టోర్? చేయడం వలన అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో చాలా వేగంగా మంటలు వ్యాపిస్తాయి. ఇలా స్టోరేజ్? చేయడం వలన అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి." - స్వాతిక గుప్తా, ఫైర్ సేఫ్టీ నిపుణురాలు

# ఈ యుద్ధంతో ఆర్థిక సంక్షోభం తప్పదా..?



వరుస యుద్ధాలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్తను అతలాకుతలం చేస్తున్నాయి. భారత్ లాంటి పేదదేశం మరింత కుంగిపోయేలా చేస్తోంది. కరోనాతో మొదలైన దాడి ఇప్పుడు గల్ఫ్ యుద్ధంతో తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్పై ఇజ్రాయిల్, అమెరికాల దాడితో చమురుత సంక్షోభంతో దారుణ పరిస్థితి మొదలు కానుంది. ఇది తరవాత క్రమంగా నిత్యాసవరాలు, కూరగాయలు, మందులపై పడనుంది. అన్నింటికీ మూలం చమురు కనుక ఈ యుద్ధంతో చమురు సంక్షోభం తప్పేలా లేదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి భారత ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ యుద్ధంతో చమురు ధరలు కొండెక్కి.. వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం భారీగా పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన కలుగుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై ఈ యుద్ధ ప్రభావం తోణమే ప్రారంభమవుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఈ సెగ సామాన్యులకు కూడా త్వరగానే తగలబోతోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయాయి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడంద్వారా సరుకు రవాణా ఆగిపోవడం ఖాయం అయ్యింది. ఏతావాతా అది మన జేబులు చల్లుపెట్టడం, ధరలపై ప్రభావం చూపడం తద్వారా మన వంటింటికి కూడా తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందనడంలో సందేహం లేదు. మనకు అవసరమైన సోయా, సన్ ఫ్లవర్ వంటి వంట నూనెలు, పప్పు దినుసులను ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనా, బ్రెజిల్, అమెరికా నుంచి సోయా ఆయిల్, ఉక్రెయిన్, రష్యాల నుంచి సన్ ఫ్లవర్ ఆయిల్ దిగుమతవుతున్నాయి .వంట నూనెలను తీసుకొచ్చే నౌకలు సూయజ్ కెనాల్, హోర్ముజ్ జలసంధి మీదగా రావాలి. ఇరాన్ ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని మూసి వేసింది. దీంతో వీటిని తీసుకొచ్చే నౌకలు మరింత దూరం ప్రయాణించి మన రేవులకు చేరాలి. దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగి ధరల పెరుగుదల మీద తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే ముడిచమురు దిగుమతుల ప్రభావం వల్ల వంట గ్యాస్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. మనదేశం ప్రతి ఏటా 5–6 మిలియన్ టన్నుల మేర కందిపప్పు, పెసరపప్పు వంటి పప్పు ధాన్యాలను మయన్మార్, కెనడా, ఆఫ్రికా నుంచి దిగుమతి చేసుకుంటోంది. నిజానికి మనదేశంలో పప్పు దినుసులు విపరీతంగా పండుతున్నా ఎందుకనో దిగుమతులు చేస్తున్నాం. వీటిని దేశీయంగా పండిస్తున్నా ధరలు రావడం లేదు. రైతులను ప్రోత్సహించడం లేదు. కందులు, సోయా అమ్ముకోలేక ఏటా రైతులు నానా యాతన పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఈ సందర్భంగా అయినా దేశీయ పంటలను ప్రోత్సహిస్తే మంచిది. పప్పులు, నూనె ధాన్యాలకు మన నేలలు అనుకూలం. ఇకపోతే ఇరాన్ ఆంక్షలతో హోర్ముజ్ జలసంధి స్థంభించిన కారణంగా వీటిని తీసుకొచ్చే నౌకలు కూడా మరో మార్గంలో ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఫలితంగా రవాణా ఖర్చులు, బీమా ఖర్చులు భారీగా పెరిగి వాటి ప్రభావం రిటైల్ కొనుగోలుదారులపై పడుతుంది. అలాగే మనం వాడే జీడిపప్పు, పిస్తా, ఎండు ద్రాక్ష, ఆప్రికాట్ వంటి డ్రైఫ్రూట్స్, నట్స్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదముంది. వీటిని ఎక్కువగా ఇరాన్, అఫ్గానిస్థాన్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ఇరాన్ యుద్ధంలో తలమునకలై ఉంది. మరోవైపు అఫ్గనిస్థాన్ కూడా పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఈ నేపథ్యంలో వీటి దిగుమతులు కూడా ప్రభావితమవుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు తొలగితే కొంత ఊపిరిపీల్చుకోగలుగుతారు. నిజానికి దేశంలో పంటలు పండుతున్నా దిగుమతులు విపరీతంగా చేసుకుం టున్నాం. దిగుమతులపై ఆంక్షలు విధిస్తే దేశీయంగా మన ఉప్పులు, పప్పులు కొనుగోలు చేసుకోవచ్చు. రైతులను ఈ దిశగా ప్రోత్సహించే చర్యలు కరువయ్యాయి. దిగుమతుల దాడుల కారణంగానే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్‌నూ పేదరికం పట్టి పీడిస్తోంది. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారనే అభిప్రాయం ఉంది. పాలకుల దృష్టి లోప కారణంగా మనదేశంలో పేదలు ఎదగడం లేదు. నిత్యావసరాలు వారికి అందడం లేదు. ఔషధాల ధరలు విపరీతంగా పెరిగాయి. విద్య, వైద్యం అందకుండా పోతోంది. వీటి గురించి పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని అన్న రకాల వస్తువుల ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. డబ్బున్న పాలకులు ఉండడం వల్ల వారికి పేదరికం అర్థం కావడం లేదు. పేదరికం సామాజిక రుగ్మతగా గుర్తించడం లేదు. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చుతాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయో ఆయా సందర్భాల్లో జరుగుతున్న అనేకానేక ఆత్మహత్యలు ధృవీకరిస్తున్నాయి. బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగయ్యింది. మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలుగా కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ఈ దశలో మనం సంస్కరణలకు దిగాలి. ఆహారా ధాన్యాల దిగుమతులను తగ్గించుకోవాలి. దేశీయంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి. దేశీయ వస్తువులను వాడాలనడం కాదు..దేశీయ ఆహారాలనే వాడలనే నినాదం రావాలి. ఈ యుద్ధంతో అయినా పాలకుల ఆలోచనా తీరు మారాలి. లేకుంటే సంక్షోభంలో కూరుకుపోవడం ఖాయం. అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, సామాజిక సమస్యలు పేదరికానికి కారణమౌతున్నాయి. ఇవి ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా వాటి ఫలాలు, ఫలితాలు పేదలకు చేరడంలేదు. కారణం అవి సరిగా లేకపోవడం లేదా, అమలులో లోపాలు ఉండడమే కారణంగా చూడాలి. ప్రపంచ యుద్ధాలతో మనం మారాలి. స్వయం సమృద్ధి దిశగా నడవాలి. సంక్షోభాలను ఎదుర్కొనేలా నిలబడగాలి. అప్పుడే దేశం ఆర్థికంగా నిలబడుతుంది.

# మోడీ పర్యటనలకు దాడులకు లింకేంటి...

## యుంద్ధం అన్నది మా ప్రణాళికలో భాగం

## విమర్శలకు దీటుగా స్పందించిన ఇజ్రాయిల్

**న్యూఢిల్లీ,మార్చి4:** ఇరాన్ – ఇజ్రాయెల్ దేశాల మధ్య గత ఐదు రోజుల నుంచి యుద్ధం నడుస్తోంది. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్, అమెరికా దళాలు సంయుక్తంగా ఇరాన్‌పై బాంబు దాడులు చేశాయి. ఇరాన్ నాయకులే లక్ష్యంగా టెహ్రాన్‌లోని 30 చోట్ల బాంబు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన భార్య, కూతురు, అల్లుడు, మనవడు ప్రాణాలు కోల్పోయారు. శనివారం జరిగిన దాడుల్లో ఖమేనీ చనిపోగా.. మరుసటి రోజు ఈ విషయాన్ని ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇజ్రాయెల్, అమెరికాలపై ప్రతి దాడులకు దిగింది. ఖమేనీ మృతి చెందినా ప్రధాని మోడీ స్పందించడం లేదని, ఖండించడం లేదని విపక్ష పార్టీలు నిలదీస్తున్నాయి. మోడీ తీరువల్ల భారత్ పరువు పోయిందని గగ్గోలు పెడుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడానికి రెండు రోజుల ముందు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఫిబ్రవరి 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు మోదీ పర్యటన సాగింది. మోదీ పర్యటన ముగిసిన సరిగ్గా రెండు రోజులకు.. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్.. ఇరాన్‌పై దాడి చేసింది. ఈ విషయం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న చర్చ,



సోషల్ మీడియా ప్రచారాలపై స్పందించారు. రూవెన్ అజర్ మాట్లాడుతూ.. 'అదొక ఆపరేషనల్ అవకాశం మాత్రమే. ప్రధాని మోదీ వెళ్లిపోయిన తర్వాత ఆ అవకాశం వచ్చింది. మోదీ పర్యటన సందర్భంగా ఆయనతో దేశాభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడాము. ఈ విషయం గురించి ఆయనతో చర్చించలేదు. దాడులు చేస్తామని ఆ సమయానికి మాకు కూడా తెలీదు. మోదీ వెళ్లిపోయిన తర్వాత ఇరాన్‌పై దాడి చేయాలా వద్దా అన్నదానిపై నిర్ణయం తీసుకోవడానికి రెండు రోజుల సమయం పట్టింది. ఇరాన్‌పై దాడులకు ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం సెక్యూరిటీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆ తర్వాతే దాడులు జరిపాము. దాడులకు చాలా కాలం ముందునుంచే మేము అమెరికాతో సంప్రదింపులు జరుపుతూ ఉన్నాము. సరైన సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నామని చెప్పుకొచ్చారు.మోడీ పర్యటనలో యుద్ధం గురించి ఎందుకు మాట్లాడుతామని అన్నారు.

# ఇరాన్ నేతగా ఖమేనీ కుమారుడు ముజ్తబా

## అధికార మార్పిడి జరిగిందని ప్రచారం

## అధికారికంగా వెల్లడించడమే తరువాయి

**టెహ్రాన్,మార్చి4:** అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీఖమేనీ మరణించడంతో ఇరాన్ తదుపరి నాయకత్వంపై సందిగ్ధం నెలకొంది. ఎవరు పగ్గాలు అందుకుంటారన్న చర్చలో ఖమేనీ కుమారుడే ముందువరసలో ఉన్నట్లు సమాచరం. ఇప్పుడా పాలనా పగ్గాలను ఖమేనీ కుమారుడు ముజ్తబా హాళస్సేనీ ఖమేనీకి అప్పగించినట్లు వార్తలు వెలువడుతున్నాయి. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ లేని ముజ్తబా.. త్వరలోనే సుప్రీంలీడర్ గా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ఆయతుల్లా అలీ ఖమేనీ రెండో కుమారుడే ముజ్తబా. 1969లో ఇరాన్‌లోని మషాద్‌లో జన్మించారు. ముజ్తబా పదేళ్ల వయసులోనే ఇరాన్ రాజు మహమ్మద్ రెజా పహ్లవీకి వ్యతిరేకంగా 1979లో ఇస్లామిక్ విప్లవం జరిగింది. ఆ సమయంలో ఖమేనీ కుటుంబం రాజకీయంగా ఎదిగింది. ఆ తర్వాత వీరి కుటుంబం టెహ్రాన్‌లో స్థిరపడింది. కోమ్‌లోని సెమినరీస్‌లో మత విద్యను అభ్యసించిన ముజ్తబా ÷–లకెరికల్ ర్యాంక్‌కు చేరుకున్నారు. కానీ, అత్యున్నత ర్యాంక్ అయిన ఆయతుల్లాను అందుకోలేకపోయారు. అయినా సుప్రీంలీడర్ కార్యాలయంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిగా మారారు. 1980ల్లో జరిగిన ఇరాన్–ఇరాక్ యుద్ధంలో ముజ్తబా పాల్గొన్నాడు. ఆ అనుభవమే ఇరాన్ సైన్యానికి ఆయనను దగ్గర చేసింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)తో ఆయనకు బలమైన సంబంధాలు ఉన్నాయి. ముజ్తబాకు సుప్రీం పదవి దక్కడానికి ఇదీ ఓ కారణమై ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. సాధారణంగా సుప్రీంలీడర్ నియామకాన్ని చేపట్టేందుకు 88 మంది షియా మత పెద్దలతో కూడిన కమిటీ (అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్) ఉంటుంది. ఇందులో



సభ్యులను ప్రత్యక్ష ప్రజా ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారు. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించడం మత సిద్ధాంతాలకు విరుద్ధమని ఈ కమిటీ భావిస్తుంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం ముజ్తబా నియామకానికి ఈ కమిటీలోని కొందరు సుముఖంగా లేరని, కానీ ఐఆర్‌జీసీ ఒత్తిడితోనే ఆయనకు పగ్గాలు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ముజ్తబా ఇప్పటివరకు ఇరాన్‌లో అధికారిక పదవులేవీ చేపట్టలేదు. బహిరంగ ప్రసంగాల్లోనూ అరుదుగా కన్పించేవారు. అయినా రాజకీయ నియామకాలు, పాలనాపరమైన నిర్ణయాల్లో తెర వెనుక కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ముజ్తబా ఖమేనీపై 2019లో అమెరికా ఆంక్షలు విధించింది. అయినా ఆయన ప్రపంచవ్యాప్తంగా సంపన్న సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేయడమే గాక.. పశ్చిమ మార్కెట్లలో బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టినట్లు గతంలో పలు కథనాలు వెలువడ్డాయి. ముజ్తబా నికర సంపద ఎంతనే దానిపై స్పష్టత లేదు. కానీ, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఆయనకు పెట్టుబడులు ఉన్నాయట. స్విస్ బ్యాంకు ఖాతాల్లో పెద్దఎత్తున డిపాజిట్లతో పాటు.. బ్రిటన్‌లో 138 మిలియన్ డాలర్ల విలువైన లగ్జరీ ప్రాపర్టీ ఆయన పేరు మీద ఉన్నట్లు సమాచారం. ఇరాన్ సంప్రదాయ వాద రాజకీయ నాయకుడు ఘోలమ్ అలీ కుమార్తె జహ్రాను ముజ్తబా 2004లో వివాహం చేసుకున్నారు.

# ఇరాన్ రహస్య భూగర్భ అణు ప్రాజెక్ట్ ధ్వంసం

## • దాడిలో ధ్వంసం చేసినట్లు

## ఇజ్రాయిల్ రక్షణ దళం ప్రకటన

**టెహ్రాన్,మార్చి4:** ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రతరం చేసింది. ఈ క్రమంలోనే ఇరాన్ రహస్య భూగర్భ అణుప్రాజెక్టును తమ దళాలు ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రకటించింది. టెహ్రాన్ సరిహద్దుల్లోని మింజాదెహైలో రహస్యంగా ఏర్పాటుచేసిన న్యూక్లియర్ కేంద్రం కాంపౌండ్‌పై దాడి చేసినట్లు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డెఫ్రిన్ తెలిపారు. ఈ కేంద్రంలో శాస్త్రవేత్తలు రహస్యంగా పనిచేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. 2025లో అమెరికా దాడుల తర్వాత ఇరాన్ తన





అణు కార్యక్రమాన్ని ఇక్కడికి మళ్లించినట్లు పేర్కొన్నారు. గతేడాది జూన్‌లో తాము ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో 12 రోజుల పాటు దాడులు చేసిన విషయాన్ని డెఫ్రిన్ ప్రస్తావించారు. ఆ సమయంలో వాడిన మందుగుండు సామగ్రి కంటే ఎక్కువ పేలుడు పదార్థాలను ఈ నాలుగు రోజుల్లో ఇరాన్‌పై ప్రయోగించినట్లు తెలిపారు. గతంలో తాము ఇరాన్ అణుస్థావరాలను ధ్వంసం చేసినప్పటికీ ఆ దేశం అణు కార్యకలాపాలను ఆపకుండా.. అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వాటిని టెహ్రాన్ శివార్లలోని రహస్య భూగర్భ స్థావరంలో భద్రపరిచిందని తమకు కచ్చితమైన సమాచారం రావడంతో ఆ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నామన్నారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఇరాన్‌కు చెందిన 300 క్షిపణి లాంచర్‌లను తాకాయని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఆ దేశంలోని బాలిస్టిక్ క్షిపణి శ్రేణులు, వైమానిక రక్షణ వ్యవస్థలపై తమ వైమానిక దళాలు దాడులు కొనసాగిస్తున్నాయన్నారు. ఇజ్రాయెల్ చేపట్టిన తాజా దాడులకు సంబంధించిన దృశ్యాలను ఐడీఎఫ్ సోషల్ మీడియాలో షేర్ చేసింది.


Syed's Family
Dawat e Iftar
On Thursday
05th March 2026 At 5:30 PM
Presided By:
Al-Haj Syed Jahangir Hussain Sahab
(TELANGANA STATE CONGRESS PARTY
MINORITY SENIOR LEADER)
Venue:
S.J.H Residence, Noor Manzil,
Roda Mestry Nagar (B),
Quthbullapur, Hyderabad,
SJH YOUTH TEAM QUTHBULLAPUR

## భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం



**హాలియా 05/03/26:** చింతగూడెం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో సీడీపీఓ గారి ఆదేశాను సారం...భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం సూపర్ వైజర్ యస్ సరిత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు గల ఆడపిల్లలకు హెల్ప్ లైన్ నంబర్స్ పైన, బాల్య వివాహాలు జరుగుతున్నట్టు తెలిసిన వెంటనే హెల్ప్ లైన్ నంబర్స్ కి కాల్ చెయ్యాలని, స్కూల్ కి రాకుండా లాంగ్ ఆబ్సెంస్ లో ఉన్న పిల్లల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పైన, మొబైల్ వాడకం, తదితర అంశాల పై అవేర్నెస్ కల్పించటం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతగూడెం జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం గారు మిగతా స్కూల్ స్టాఫ్ అంగన్వాడి టీచర్ యమున మరియు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు

## కంకల్ గ్రామంలో ఘనంగా హోలీ సంబరాలు





**వికారాబాద్ జిల్లా మార్చ్ 5 పరిగి డివిజన్** పూడూర్ మండలం పరిధిలో వివిధ గ్రామాలలో హోలీ పండుగను గ్రామస్థులు రకరకాల రంగులు చల్లుకొని ఎంతో రంగా రంగా వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. కులాలకు అతీతంగా చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లి స్నేహభావాన్ని పంచుకున్నారు. గ్రామ వీధులు రంగుల హరివిల్లులా మారి పండుగ శోభను సంతరించుకున్నాయి. హిందూ పండుగలో అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకునే పండుగ హోలీ. కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ జరుపుకునే ఈ పండగ స్నేహానికి సమానత్వానికి ప్రతీక,ఈ సందర్భంగా అందరూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ.. సాంప్రదాయ పద్ధతిలో పండుగను జరుపుకున్నారు. హోలీ పండుగ గ్రామంలో ఐక్యత, స్నేహభావం, సౌహార్దతకు ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమంలో చిన్నారులు, యువకులు, పెద్దలు, మహిళలు నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు సీటు కేటాయించాలని



**దోమ** మండల ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు బొంపల్లి వెంకటేష్ మాదిగ బుధవారం రోజున ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని 17 లోకసభ స్థానాలలో గతంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా కేటాయించలేదని అన్నారు కనీసం ఏప్రిల్ లో ఖాళీ అవుతున్న రాజ్యసభలో అయినా కనీసం ఒక సీటు మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో 12 శాతం జనాభా కలిగిన మాదిగల గొంతును దేశ రాజధాని లో వినిపించేందుకు కాంగ్రెస్ పార్టీ.. అగ్ర నాయకత్వం కల్పించాలని సోనియా గాంధీ గారు రాహుల్ గాంధీ గారు మల్లికార్జున కార్గే తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు. చోరవ తీసుకోవాలని ఆయన కోరారు రాజ్య సభలో మాదిగలకు సీటు కేటాయించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని వెచ్చరించారు

## నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో ఘనంగా హోలీ సంబరాలు



**వికారాబాద్ జిల్లా మార్చ్ 5 పరిగి డివిజన్** పూడూర్ మండలం పరిధిలో నిజాంపేట్ మేడిపల్లి హోలీ పండుగను గ్రామస్థులు రకరకాల రంగులు చల్లుకొని ఎంతో రంగా రంగా వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. కులాలకు అతీతంగా చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లి స్నేహభావాన్ని పంచుకున్నారు. గ్రామ వీధులు రంగుల హరివిల్లులా మారి పండుగ శోభను సంతరించుకున్నాయి. హిందూ పండుగలో అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకునే పండుగ హోలీ. కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ జరుపుకునే ఈ పండగ స్నేహానికి సమానత్వానికి ప్రతీక,ఈ సందర్భంగా అందరూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ.. సాంప్రదాయ పద్ధతిలో పండుగను జరుపుకున్నారు. హోలీ పండుగ గ్రామంలో ఐక్యత, స్నేహభావం, సౌహార్దతకు ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమంలో చిన్నారులు యువకులు, పెద్దలు, మహిళలు నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైకుంఠధామం వెళ్లే దారికి రోడ్డు మరమ్మతులు చేసిన స్థానిక సర్పంచ్ మంజుల వెంకటేష్



**వికారాబాద్ జిల్లా మార్చ్ 5** పూడూరు మండల పరిధిలో తుర్క ఎంకేపల్లి గ్రామంలో
ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి చొరవతో గ్రామం నుండి వైకుంఠధామం వెళ్లే రహదారి విస్తరణ మరియు రోడ్డు మరమ్మత్తులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో ఏ సమస్యలు ఉన్న ఏ అభివృద్ధి సంక్షేమ పథకాలు వచ్చిన గ్రామంలో అందరికీ సమానంగా అందిస్తానని చెబుతున్నాను ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్శమోని.మంజుల వెంకటేష్ మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి వార్డు సభ్యులు బేగరి.సుదర్శన్ మరియు చుక్క.లక్ష్మమ్మ నర్సింలు పాల్గొని ప్రారంభించారు..!!

# రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్.. 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ..!!



**వికారాబాద్ జిల్లా మార్చ్ 5 పరిగి డివిజన్:**రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది.ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది.

సన్న బియ్యం నిల్వల సామర్థ్యంపై ఆందోళన:

దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు,సాధ్యాసాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది.

సమస్యలు:

ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అనుభవాల దృష్ట్యా అనేక సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతోపాటు.. డీలర్లు, హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వర్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 15-20 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉంది.

## మార్చి 6వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి..

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్






**సూర్యాపేట జిల్లా మార్చి 4:**ఆరోగ్యం, అరైవ్.. అలైవ్, సంక్షేమం,పిల్లల భద్రత, డ్రగ్స్ అడ్డుకట్ట, రైతు సంక్షేమం, వ్యవసాయం విద్య, యువత క్రీడలు, మహిళలు, పర్యావరణం అంశాలపై సమీక్ష నిర్వహించారు బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన... ప్రగతి -99 రోజుల ప్రణాళికల కార్యాచరణ అమలు పై రెవెన్యూ, పంచాయతీరాజ్, ప్రణాళిక, ఇరిగేషన్, వ్యవసాయం, ఉద్యానవన, విద్య, వైద్య, సంక్షేమ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడం, సేవలను సమర్థవంతంగా అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై విపులంగా దిశానిర్దేశం చేశారు.యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు యూత్ వీక్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా స్థాయి టెలికమ్యూనికేషన్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ-ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్ల స్వీకరణ ఉంటుందని,ఇక నుంచి అన్ని ఫైళ్లు ఈ-ఆఫీస్ ద్వారానే పంపాలని స్పష్టం చేశారు.ప్రత్యేక అధికారులు సంక్షేమ గృహాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని, టాస్క్ ద్వారా యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ప్రణాళిక అధికారి ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు.మున్సిపాలిటీలు, పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. డ్రగ్స్ నివారణ, పిల్లల రక్షణ, భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా గ్రామసభల్లో చదివి వినిపించాలని, ఇందుకొరకు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, రూ.500 లకే గ్యాస్, తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను సేకరించి గ్రామసభల్లో చదివి వినిపించాలని సూచించారు. గ్రామసభల్లో లబ్ధిదారులకు అందిన ప్రయోజనాలను వివరించాలని ఆదేశించారు. భూ సేకరణ, అటవీ అనుమతులపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మన ఊరు -- మనబడి పెండింగ్ బిల్లులపై నివేదిక సమర్పించాలని డిఈఓను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ సిబ్బందికి ప్రజాపాలన ప్రగతి కార్యాచరణలో చేపట్టనున్న కార్యక్రమాలపై వివరించాలని సూచించారు. జరిగిన కార్యక్రమాల పై ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. యూరియా యాప్ వినియోగం తదితర అంశాలపై రైతులతో అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్.పి. నరసింహా, అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గట్టుపల్లి గ్రామంలో ఘనంగా హోలీ సంబరాలు





**వికారాబాద్ జిల్లా మార్చ్ 5 పరిగి డివిజన్ :** పూడూర్ మండలం పరిధిలో గట్టుపల్లి గ్రామంలో హోలీ పండుగను గ్రామస్థులు రకరకాల రంగులు చల్లుకొని ఎంతో రంగా రంగా వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. కులాలకు అతీతంగా చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లి స్నేహభావాన్ని పంచుకున్నారు. గ్రామ వీధులు రంగుల హరివిల్లులా మారి పండుగ శోభను సంతరించుకున్నాయి.హిందూ పండుగలో అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకునే పండుగ హోలీ. కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ జరుపుకునే ఈ పండగ స్నేహానికి సమానత్వానికి ప్రతీక,ఈ సందర్భంగా అందరూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ.. సాంప్రదాయ పద్ధతిలో పండుగను జరుపుకున్నారు. హోలీ పండుగ గ్రామంలో ఐక్యత, స్నేహభావం, సౌహార్దతకు ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమంలో చిన్నారులు, యువకులు, పెద్దలు, మహిళలు నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కంకల్ గ్రామంలో ఘనంగా హోలీ సంబరాలు





**వికారాబాద్ జిల్లా మార్చ్ 5 పరిగి డివిజన్ :** పూడూర్ మండలం పరిధిలో హోలీ పండుగను గ్రామస్థులు రకరకాల రంగులు చల్లుకొని ఎంతో రంగా రంగా వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. కులాలకు అతీతంగా చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లి స్నేహభావాన్ని పంచుకున్నారు. గ్రామ వీధులు రంగుల హరివిల్లులా మారి పండుగ శోభను సంతరించుకున్నాయి. హిందూ పండుగలో అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకునే పండుగ హోలీ. కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ జరుపుకునే ఈ పండగ స్నేహానికి సమానత్వానికి ప్రతీక,ఈ సందర్భంగా అందరూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ.. సాంప్రదాయ పద్ధతిలో పండుగను జరుపుకున్నారు. హోలీ పండుగ గ్రామంలో ఐక్యత, స్నేహభావం, సౌహార్దతకు ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఎం రవీందర్ చిన్నారులు యువకులు, పెద్దలు, మహిళలు నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెద్ద మాదారం గ్రామంలో ఘనంగా హోలీ సంబరాలు





**వికారాబాద్ జిల్లా మార్చ్ 5 పరిగి డివిజన్** పరిగి మండల్ పరిధిలో పెద్ద మాధారం గ్రామంలో గ్రామ సర్పంచ్ బి రాములు ఆధ్వర్యంలో హోలీ పండుగను గ్రామస్థులు రకరకాల రంగులు చల్లుకొని ఎంతో రంగా రంగా వైభవంగా ఘనంగా డప్పుల మేలాలతో ఊరంతా కేరింతలు వేస్తూ హోలీ పండుగ జరుపుకున్నారు. కులాలకు అతీతంగా చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లి స్నేహభావాన్ని పంచుకున్నారు. గ్రామ వీధులు రంగుల హరివిల్లులా మారి పండుగ శోభను సంతరించుకున్నాయి. హిందూ పండుగలో అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకునే పండుగ హోలీ. కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ జరుపుకునే ఈ పండగ స్నేహానికి సమానత్వానికి ప్రతీక,ఈ సందర్భంగా అందరూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ.. సాంప్రదాయ పద్ధతిలో పండుగను జరుపుకున్నారు. హోలీ పండుగ గ్రామంలో ఐక్యత, స్నేహభావం, సౌహార్దతకు ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వార్డ్ నెంబర్స్ చిన్నారులు యువకులు, పెద్దలు, మహిళలు నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కీలక పోరుకు టీమిండియా సిద్ధం

- నేడు వాంఖడే మైదానం వేదికగా సెమీఫైన్-2
- ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనున్న భారత్
- అభిషేక్ శర్మపై వేటు పడే అవకాశం!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. ముంబైలోని వాంఖడే మైదానం వేదికగా గురువారం రాత్రి 7 గంటలకు ప్రారంభమయ్యే సెమీఫైన్-2లో ఇంగ్లండ్‌తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్ చేరనుండటంతో ఇరు జట్లు విజయమే లక్ష్యంగా సన్నదమవుతున్నాయి. వెస్టిండీస్‌తో తమ ఆఖరి సూపర్-8 మ్యాచ్‌లో అసాధారణ ప్రదర్శనతో విజయం సాధించిన భారత్.. అదే జోరు కనబర్చి ఇంగ్లండ్‌ను మట్టికరిపించాలనుకుంటుంది. తద్వారా టీ20 ప్రపంచకప్ 2022 సెమీఫైనల్లో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటుంది. బలబలాల పరంగా ఇరు జట్లు పటిష్టంగా ఉండటంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. లీగ్ దశను భారత్ అజేయంగా ముగిస్తే.. సూపర్-8ను ఇంగ్లండ్ అజేయంగా ముగించి సెమీస్‌కు అర్హత సాధించింది. పేలవ ప్రదర్శనతో జట్టుకు భారంగా మారిన విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మను తుది జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. బ్యాటింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ అభిషేక్ శర్మ తీవ్రంగా నిరాశపర్చాడు. విండీస్‌తో మ్యాచ్‌లో రెండు సునాయస క్యాచ్‌లను వదిలేసాడు. ఇప్పటి వరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో మూడు సార్లు డకౌట్ అయిన అభిషేక్ శర్మ 80 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. ఆఫ్ స్పిన్నర్‌ను ఎదుర్కోవడంలో అభిషేక్ శర్మ తడబడుతున్నాడు. ఈ క్రమంలోనే అతన్ని పక్కనపెట్టి రింకూ సింగ్‌ను ఆడించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ టీమ్‌మేనేజ్‌మెంట్ ఆ సాహసం చేయకపోవచ్చు. ఎలాంటి మార్పులు లేకుండా గత కాంబినేషన్‌నే కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి గత మూడు మ్యాచ్‌ల్లో తీవ్రంగా తడబడ్డాడు. ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. దాంతో వరుణ్ చక్రవర్తిని తప్పించి కుల్దీప్ యాదవ్‌ను ఆడిస్తారా అనే చర్చ కూడా జరుగుతుంది. కానీ ఇంగ్లండ్‌పై వరుణ్ చక్రవర్తికి మెరుగైన రికార్డ్ ఉంది. కాబట్టి అతన్ని కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. అయితే వాంఖడే పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది.

## బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి టాప్ ర్యాంక్

టీ20 వరల్డ్ కప్ మధ్యలోనే పొట్టి ఫార్మాట్లో ఆటగాళ్ల ర్యాంకింగ్‌లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసింది. వరల్డ్ కప్‌లో దారుణంగా విఫలమైన అభిషేక్ శర్మ.. టీ20 నెంబర్ వన్ ర్యాంక్‌ను మాత్రం నిలబెట్టుకున్నాడు. బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ వరల్డ్ కప్‌లో రెండు సెంచరీలు సాధించిన పాక్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను సాధించాడు. ఏకంగా 848 రేటింగ్ పాయింట్లతో రెండోస్థానానికి చేరుకున్నాడు. అభిషేక్ శర్మ ఖాతాలో 874 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఇంగ్లాండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ ఒకస్థానం దిగజారి మూడోస్థానంలో ఉన్నాడు. 783 రేటింగ్ పాయింట్లతో ఇషాన్ కిషన్ నాల్గో స్థానంలో, 749 రేటింగ్ పాయింట్లతో ఆరవ స్థానంలో తిలక్ వర్మ ఆరోస్థానంలో నిలిచారు. దక్షిణాఫ్రికాకు చెందిన డెవాల్డ్ బ్రెవిస్ ఒక స్థానం ఎగబాకి ఎనిమిదో స్థానానికి చేరాడు. ఈ ప్రపంచ కప్‌లో 292 పరుగులు చేసిన తర్వాత జింబాబ్వే బ్యాట్స్‌మెన్ బ్రియాన్ బెన్నెట్ ఆరు స్థానాలు ఎగబాకి 11వ స్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ ర్యాన్ రికెల్టన్ 13వ స్థానానికి, ఐడెన్ మార్క్రామ్ 16వ స్థానానికి చేరుకున్నారు. సూపర్-8లో విండీస్‌పై అద్భుతంగా ఆడిన సంజు శాంసన్.. 25 స్థానాలు ఎగబాకి 40వ స్థానానికి చేరుకున్నాడు. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా కూడా బ్యాట్స్‌మెన్ జాబితాలో కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్ 43వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ విభాగంలో టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఆధిపత్యం కొనసాగుతోంది. ఈ ప్రపంచకప్‌లో వరుణ్ చక్రవర్తి 12 వికెట్లు పడగొట్టాడు. రషీద్ ఖాన్ రెండోస్థానంలో ఉండగా.. పాక్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ 3వ స్థానానికి ఎగబాకాడు.ఆదిల్ రషీద్, కార్బిన్ బాష్ ఒక్కోస్థానం కోల్పోయి 4వ, 5వ స్థానాల్లో ఉన్నారు. భారత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఒక స్థానం ఎగబాకి ఏడో స్థానానికి చేరుకోగా.. అర్ష్‌దీప్ సింగ్ ఆరు స్థానాలు ఎగబాకి 13వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లాండ్ పేసర్ లియామ్ డాసన్ తొమ్మిది స్థానాలు ఎగబాకి 14వ స్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ లుంగీ ఎంగిడి ఆరు స్థానాలు ఎగబాకి 20వ స్థానానికి చేరుకున్నాడు. ఆల్ రౌండర్ జాబితాలో జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా 328 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. హార్దిక్ పాండ్యా రెండో స్థానానికి చేరుకోగా.. సైమ్ అయూబ్ మూడోస్థానానికి పడిపోయాడు. జాసన్ హోల్డర్ ఎనిమిది స్థానాలు ఎగబాకి 11వ స్థానానికి చేరుకున్నాడు. వరల్డ్ కప్ ముగిసేలోపు ఈ ర్యాంక్‌ల్లో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది.




## వాంఖడేను సైలెంట్ చేస్తాం




### టీమిండియాకు సామ్ కరన్ హెచ్చరిక

టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా నేడు జరగబోయే భారత్ ఇంగ్లాండ్ సెమీఫైనల్ పోరుకు ముందే వాతావరణం వేడెక్కింది. మైదానంలోకి అడుగుపెట్టక ముందే ఇంగ్లాండ్ ఆటగాళ్లు మైండ్ గేమ్స్ మొదలుపెట్టారు. ముఖ్యంగా ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు భారత అభిమానుల్లో సెగ పుట్టిస్తున్నాయి. వాంఖడే స్టేడియం అంటేనే క్రికెట్‌కు పెట్టింది పేరు, అక్కడ ప్రేక్షకుల అరుపులతో స్టేడియం దద్దరిల్లిపోతుంది. అటువంటి స్టేడియాన్ని నిశ్శబ్దంగా మారుస్తామని సవాల్ విసరడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముంబయిలో జరగబోయే ఈ కీలక పోరులో గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లాలనే కసితో ఉన్న టీమిండియాను ఆ మాటలు ఎంతవరకు ప్రభావితం చేస్తాయో చూడాలి. సెమీ ఫైనల్‌కు ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సామ్ కరన్ మాట్లాడుతూ గురువారం వాంఖడే స్టేడియం చాలా ప్రశాంతంగా, నిశ్శబ్దంగా ఉంటుందని తాను భావిస్తున్నట్లు నవ్వుతూ చెప్పారు. "ఒకవేళ స్టేడియంలోని ప్రేక్షకులు నిశ్శబ్దంగా ఉన్నారంటే, మైదానంలో ఇంగ్లాండ్ జట్టు చాలా బాగా రానిస్తుందని అర్థం" అని వివరించారు. ముంబయి క్రౌడ్ ఇచ్చే మద్దతు తమకు తెలుసని, కానీ వారిని సైలెంట్‌గా చేయడం ద్వారా భారత్‌పై ఒత్తిడి పెంచవచ్చని కరన్ అభిప్రాయపడ్డారు. అభిమానుల అరుపులను నియంత్రించగలిగితే తాము మ్యాచ్‌లో ఆధిపత్యం ప్రదర్శిస్తున్నట్లేనని ధీమా వ్యక్తం చేశారు. సామ్ కరన్ చేసిన ఈ వ్యాఖ్యలు 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ ముందు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ చేసిన వ్యాఖ్యలను గుర్తుకు తెస్తున్నాయి. అప్పట్లో అహ్మదాబాద్‌లోని లక్షా ముప్పై రెండు వేల మంది ప్రేక్షకులను నిశ్శబ్దంగా మార్చడం కంటే సంతృప్తినిచ్చే విషయం మరొకటి ఉండదని కమిన్స్ చెప్పారు. అన్నట్లుగానే ఆ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా భారత్‌ను ఓడించి లక్షలాది మంది భారతీయుల హృదయాలను బద్దలు కొట్టింది. ఇప్పుడు సరిగ్గా అదే బాటలో సామ్ కరన్ కూడా స్టేడియంను సైలెంట్ చేస్తామంటూ వ్యాఖ్యానించడం భారత అభిమానులకు ఆ చేదు జ్ఞాపకాలను గుర్తు చేస్తోంది. భారత్‌లో ఆడేటప్పుడు ఉండే హై వోల్టేజ్ శబ్దాన్ని తాము బ్లాక్ చేయగలమని సామ్ కరన్ పేర్కొన్నారు. ఇంగ్లాండ్ ఆటగాళు ఐపీఎల్ వంటి టోర్నీల వల్ల ఇక్కడి వాతావరణానికి, ప్రేక్షకులకు బాగా అలవాటు పడ్డారని చెప్పారు. "చాలా మంది యువ క్రికెటర్లు భారత్‌తో సెమీస్ ఆడాలని కలలు కంటారు, మాకు ఆ అవకాశం రావడం గొప్ప విషయం" అని కరన్ అన్నారు. స్టేడియం లోపల ఎంత సౌండ్ ఉన్నా దానిని ఒక అద్భుతమైన అనుభవంగా తీసుకుంటామని, కానీ అంతిమంగా మా లక్ష్యం మాత్రం స్టేడియాన్ని నిశ్శబ్దంగా మార్చి ఫైనల్‌కు వెళ్లడమేనని కరన్ స్పష్టం చేశారు.భారత్, ఇంగ్లాండ్ జట్లు టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో తలపడటం ఇది వరుసగా మూడోసారి. 2022లో అడిలైడ్‌లో జరిగిన సెమీస్‌లో ఇంగ్లాండ్ 10 వికెట్ల తేడాతో భారత్‌ను చిత్తు చేయగా, 2024లో జార్జ్ టౌన్ వేదికగా జరిగిన పోరులో భారత్ 68 పరుగులతో ప్రతీకారం తీర్చుకుంది. ఈ నేపథ్యంలో సామ్ కరన్ మాట్లాడుతూ 2022లో తాము ఆడిన ఆ 'పర్ఫెక్ట్ గేమ్'ను మళ్లీ రిపీట్ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆ రోజు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారని, జోస్ బట్లర్, అలెక్స్ హేల్స్ అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత్‌ను ఓడించినట్లు గుర్తు చేసుకున్నారు.

## హిస్టరీ క్రియేట్ చేయనున్న జస్‌ప్రీత్ బుమ్రా..




టీ20 ప్రపంచకప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకుంది. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న రెండో సెమీఫైనల్ పోరుపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ మ్యాచ్ కేవలం భారత్ ఫైనల్ చేరుతుందా లేదా అన్నదానికే పరిమితం కాలేదు.. టీమిండియా గన్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కెరీర్‌లో ఒక మైలురాయిని చేరుకోవడానికి సిద్ధంగా ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో బుమ్రా 500 వికెట్ల క్లబ్‌లో చేరడానికి సరిగ్గా ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. ఇప్పటివరకు భారత క్రికెట్ చరిత్రలో కేవలం ఏడుగురు బౌలర్లు మాత్రమే ఈ అరుదైన ఘనతను సాధించారు. ఇప్పుడు ఆ దిగ్గజాల సరసన బుమ్రా పేరు కూడా చేరబోతోంది. ప్రస్తుతం బుమ్రా గణాంకాలు చూస్తే.. మూడు ఫార్మాట్లు (టెస్టులు, వన్డేలు, టీ20లు) కలిపి మొత్తం 499 వికెట్లు పడగొట్టాడు. ఇందులో టెస్టుల్లో 234 వికెట్లు, వన్డేల్లో 149 వికెట్లు, టీ20 ఇంటర్నేషనల్స్‌లో 116 వికెట్లు ఉన్నాయి. ఇంగ్లాండ్‌తో జరిగే ఈ సెమీఫైనల్ మ్యాచ్‌లో బుమ్రా ఒక్క వికెట్ తీసినా, అంతర్జాతీయ స్థాయిలో 500 వికెట్ల మార్కును అందుకున్న ఎనిమిదో భారత బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఒక ఫాస్ట్ బౌలర్‌గా, అది కూడా గాయాల బెడదను తట్టుకుంటూ ఇన్ని వికెట్లు తీయడం బుమ్రాలోని అసాధారణ ప్రతిభకు నిదర్శనం. భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన జాబితాను పరిశీలిస్తే.. అనిల్ కుంబ్లే (956), రవిచంద్రన్ అశ్విన్ (765), హర్భజన్ సింగ్ (717), కపిల్ దేవ్ (687), రవీంద్ర జడేజా (634), జహీర్ ఖాన్ (610), జవగల్ శ్రీనాథ్ (551) వంటి దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు బుమ్రా కూడా ఈ ఎలైట్ లిస్టులోకి చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా వాంఖడే వంటి బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌పై ఇంగ్లాండ్ బ్యాటర్లను కట్టడి చేయడంలో బుమ్రా పాత్ర కీలకం కానుంది. జోస్ బట్లర్ లేదా సాల్ట్ వంటి కీలక వికెట్లను బుమ్రా తన 500వ వికెట్‌గా మార్చుకుంటాడేమో చూడాలి. ఈ వరల్డ్ కప్ టోర్నీలో టీమిండియా ప్రదర్శన అద్భుతంగా సాగుతోంది. సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఒక్క ఓటమి మినహా, భారత్ అన్ని మ్యాచ్‌ల్లోనూ ఆధిపత్యం ప్రదర్శించింది.

## పాకిస్థాన్ హెడ్ కోచ్‌గా సర్ఫరాజ్ అహ్మద్!




ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో పేలవ ప్రదర్శన కనబర్చిన పాకిస్థాన్ జట్టులో భారీ ప్రక్షాళన చేపట్టినట్లు తెలుస్తోంది. జట్టుకు భారంగా మారిన సీనియర్ ఆటగాళ్లతో పాటు సపోర్ట్ స్టాఫ్‌ను మార్చే యోచనలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్‌గా ఆ జట్టు మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ ఖాన్‌ను నియమించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.గత ఐదు నెలలుగా ఖాళీగా ఉన్న ఈ పదవిని సర్ఫరాజ్ అహ్మద్‌తో భర్తీ చేయాలని పీసీబీ భావిస్తున్నట్లు ఆ దేశ ఛానెల్ జియో న్యూస్ పేర్కొంది. ఈ ఏడాది మే నెలలో బంగ్లాదేశ్‌తో జరిగే టెస్ట్ సిరీస్ సమయంలో పాకిస్థాన్ హెడ్ కోచ్‌గా సర్ఫరాజ్ అహ్మద్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఇటీవల ముగిసిన అండర్ 19 ప్రపంచకప్, అండర్ ఆసియా కప్ టోర్నీల్లో పాకిస్థాన్ జట్లకు సర్ఫరాజ్ అహ్మద్ హెడ్ కోచ్‌గా వ్యవహరించాడు.అతని మార్గదర్శకంలో పాకిస్థాన్ అండర్ 19 టీమ్ ఆసియా కప్ గెలుచుకుంది. ఫైనల్లో భారత అండర్ 19 జట్టును ఓడించింది. అండర్ 19 ప్రపంచకప్‌లో మాత్రం భారత్ చేతిలో ఓటమిపాలైంది. భారత జట్టుపై సర్ఫరాజ్ అహ్మద్‌కు మెరుగైన రికార్డ్ ఉంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ అండర్ 19 టీమ్ ఆసియా కప్ గెలిచిన సందర్భంగా అతన్ని హెడ్ కోచ్‌గా నియమించాలనే డిమాండ్ వ్యక్తమైంది. పీసీబీ ఛైర్మన్ మోహ్సిన్ నఖ్వీని ఆ దేశ అభిమానుల ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.పాకిస్థాన్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్ పదవి గత ఐదు నెలలుగా ఖాళీ ఉంది. ఇటీవల సౌతాఫ్రికాతో సొంతగడ్డపై జరిగిన టెస్ట్ సిరీస్‌ను పాకిస్థాన్ 1-1తో సమం చేసుకుంది. ఈ సిరీస్ సమయంలో అజార్ మహమ్మద్ తాత్కాలిక కోచ్‌గా పని చేశాడు. ప్రస్తుతం సర్ఫరాజ్ అహ్మద్ పాకిస్థాన్ లయన్స్ జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. యూఏఈలో ఇంగ్లండ్ లయన్స్‌తో టీ20, వన్డే సిరీస్‌లు ఆడనున్న పాకిస్థాన్ షాహీన్స్ జట్టుతో ఉన్నాడు.వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్స్ టేబుల్‌లో ప్రస్తుతం పాకిస్థాన్ ఐదో స్థానంలో కొనసాగుతోంది.

గురువారం, మార్చి 05, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# యూట్యూబ్‌లో 'రై రై రా రా' సెన్సేషనల్ రికార్డ్..

పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' చిత్రం నుంచి విడుదలైన 'రై రై రా రా' లిరికల్ వీడియో యూట్యూబ్‌లో సంచలనం సృష్టిస్తోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ పాట 24 గంటల్లోనే 46.1 మిలియన్ వ్యూస్ సాధించి టాలీవుడ్‌లో అత్యధిక వ్యూస్ పొందిన లిరికల్ సాంగ్‌గా నిలిచింది. ఈ సాంగ్‌లో రామ్ చరణ్ డ్యాన్స్‌పై చిరంజీవి ప్రశంసలు కురిపించారు. సోషల్ మీడియాలో ఈ సాంగ్ ట్రెండింగ్‌గా కొనసాగుతోంది.రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్, ఎమోషన్స్, మాస్ ఎలిమెంట్స్ కలయికతో రూపొందుతున్న ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా విడుదలైన సెకండ్ సింగిల్ 'రై రై రా రా' లిరికల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చి స్వయంగా ఆలపించిన ఈ గీతానికి అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. ఇక జానీ మాస్టర్ రూపొందించిన కొరియోగ్రఫీ ఈ పాటకు హైలైట్‌గా నిలిచింది. ఈ సాంగ్‌లో రామ్ చరణ్ చేసిన గ్రేస్‌ఫుల్ స్టెప్పులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.






# విజయ్, సంగీత విడాకులు..

ఇళయ దళపతి విజయ్ ఇప్పుడు తన సినిమా కెరీర్ ని ముగించు కున్న సంగతి తెలిసిందే. తన ఆఖరి చిత్రం జన నాయకుడు రిలీజ్ కి ఇంకా నోచుకోలేదు కానీ ఈ గ్యాప్ లో మాత్రం విజయ్ కి ఊహించని సమస్యలు కూడా వచ్చాయి. అలా తన భార్య సంగీ త విజయ్ తో విడాకులు కావాల ని కోరుతూ కోర్టు మెట్లు ఎక్కడం షాకింగ్ గా మారింది. అయితే ఈ సమస్యపై మరో షాకింగ్ రూమర్ ఇప్పుడు సినీ వర్గాల్లో వైరల్ గా మారింది. తమ సమస్యని విజయ్ పబ్లిక్ గా పెట్టకుండా సామరస్యంగా ముగిం చాల ని చూస్తున్న ట్టుగా పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. విజయ్ అందుకు గాను తన భార్య, పిల్లలు జేసన్ సంజయ్, సాషాల భవిష్యత్తు ఆర్థిక నిలకడ కోసం భారీ మొత్తంలో 250 కోట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుస్తుంది.ఇలా తమ సమస్యని సెటిల్ చేసుకోవాలని విజయ్ భావిస్తున్నట్టు కొన్ని కొత్త రూమర్స్ ఇప్పుడు మొదలయ్యాయి. మరి దీనిపై అధికారిక క్లారిటీ బయటకి రావాల్సి ఉంది. ఇక విజయ్ మరోపక్క తన రాజకీయాల్లో బిజీగా సాగుతూ ఈ ఏడాది తమిళనాట జరగనున్న ఎన్నికలపై దృష్టి సారించారు.



# బన్నీ..మహేష్ లలో ఎవరు సేవియర్!

బన్నీ- మహేష్ నటిస్తోన్న చిత్రాలు పాన్ వరల్డ్ లో రిలీజ్ రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. బన్నీ కథానయకుడిగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 22వ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందకు రానుంది. కానీ ఏ తేదీన రిలీజ్ అవుతుంది అన్నది ప్రత్యేకంగా ప్రకటించలేదు. కానీ మహేష్ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో తెరెక్కుతోన్న 'వారణాసి' మాత్రం 2027 ఏప్రిల్ 7న రిలీజ్ అవుతుంది. అధికారికంగా ప్రకటించిన తేదీ ఇది. మొత్తం 120 దేశాల్లో వారణాసి రిలీజ్ అవుతుంది.


ఆషికా రంగనాథ్



# బాలయ్యను ఒప్పించిన ఒకే ఒక్కడు!

సూపర్‌స్టార్ రజనీకాంత్ ఈ మధ్య యంగ్ డైరెక్టర్లతో వర్క్ చేయడం మొదలు పెట్టారు. గతంలో 40 ఏళ్లు పైబడిన డైరెక్టర్లతో మాత్రమే వర్క్ చేస్తూ వచ్చిన రజనీ ఇప్పుడు పంథా మార్చుకున్నారు. యంగ్ అండ్ డైనమిక్ డైరెక్టర్లకే ప్రాధాన్యత నిస్తూ సినిమాలు చేస్తున్నారు. 35, 36 ఏళ్ల ఏజ్ ఉన్న యంగ్ డైరెక్టర్లతో ప్రస్తుతం సూపర్ స్టార్ సినిమాలు చేస్తున్నారు. ఇదే ఫార్ములాని ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి కూడా ఫాలో అవుతున్న విషయం తెలిసిందే. బాబి కొల్లితో చేస్తున్న యాక్షన్ డ్రామా తరువాత యంగ్ అండ్ ఎనర్జిటిక్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో ఓ హైవోల్టేజ్ యాక్షన్ డ్రామాకు చిరు శ్రీకారం చుట్టనున్న విషయం తెలిసిందే

# భవిష్యత్ ను అలా ప్లాన్ చేస్తే ఆటం బాంబే!

కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని పేరు. కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ శిష్యురాలిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు అటుపై చోటు చేసుకున్న ఓ ఘటనతో ఎంతో ఫేమస్ అయింది.ఆ ఘటన ఆమె జీవితాన్నే మార్చేసింది. అప్పటి వరకూ జానీ మాస్టార్ కు అసిస్టింట్ గా పనిచేసిన శ్రష్టి మాష్టర్ అయిపోయింది. కొరియోగ్రాపర్ గా తనని తాను ప్రూవ్ చేసుకునే అవకాశం వచ్చింది. -పుష్ప-, -జైలర్-, -గేమ్ ఛేంజర్-, -విక్రాంత్ రోణ-, -మావీరన్- లాంటి సినిమాల్లో కొన్ని పాటలకు కొరియోగ్రఫీ చేసింది.శ్రష్టి ప్రతిభావంతు రాలే. ఎంతో ట్యాలెంట్ ఉన్నా? బయట పడటానికి సమయం పడుతుంది? అన్నట్లు ఆమె ప్రతిభ ఓ ఘటనతో వెలుగు లోకివచ్చింది.




శ్రీలీల

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com